


జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
బుధవారం 14-1-2026 | పేజీలు: 16




# సీఎం పర్యటనకు ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**చనాక--కోరాట పంప్ హౌస్ వ ద్ద ఏర్పాట్లను పరిశీలించిన కలె క్టర్, ఎస్పీ**

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 13, (ప్రజా జ్యోతి) :** ఈ నెల 16న రాష్ట్ర ముఖ్య మంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి, ఇతర మంత్రులు, ఉ న్నతాధికారులు జిల్లాలో పర్య టించనున్న నేపథ్యంలో, ఏర్పా ట్లను ముమ్మరం చేయాలని జి ల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారు లను ఆదేశించారు. మంగళ వారం భోరాజ్ మండలం హాతీ ఘూట్ గ్రామంలోని చనాక-- కో రాట బ్యారేజీ పంప్ హౌస్ వద్ద జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలి సి ఆయన క్షేత్రస్థాయిలో పరిశీ లించారు. ఈ సందర్భంగా కలె క్టర్ మాట్లాడుతూ, చనాక- కో రాట ప్రాజెక్టు ప్రారం భోత్సవా నికి రాష్ట్ర ముఖ్యమంత్రి హాజ రవుతున్నందున ఎటువంటి లోపాలు లేకుండా పటిష్ట చర్య లు చేపట్టాలని సూచించారు. భద్రతా, ప్రోటోకాల్ పరంగా తీ సుకోవాల్సిన జాగ్రత్తలపై సం బంధిత శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. హేలీ పాడ్ వద్ద అగ్నిమాపక, వైద్య సిబ్బంది ఏర్పాటు చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి పర్య టన సాఫీగా సాగేలా అన్ని శా ఖల అధికారులు సమన్వయం తో పని చేయాలని ఆయన ది శానిర్దేశం చేశారు. ఎస్పీ మాట్లా డుతూ, భద్రత కారణాల దృ ష్ట్యా గుర్తింపు కార్డులతో పాటు పాస్ లు ఉన్న వారిని అనుమ తించడం జరుగుతుందని, ప టిష్ట బందోబస్తు ఏర్పాటు చే యడం జరుగుతుందనీ, అం దుకు గ్రామస్తులు, అధికారులు సహకరించి కార్యక్రమాన్ని విజ యవంతం చేయాలన్నారు. అంతకుముందు కలెక్టర్, ఎస్పీ లు హెలిపాడ్ ప్రాంతాన్ని, పం ప్ హౌస్, ప్రధాన కాలువ, ప్రధా న కాలువ డెలివరీ సిస్టమ్ (డి సి) వద్ద జరగబోయే పూజా కా ర్యక్రమ ప్రదేశాలను పరిశీలించి అధికారులకు పలు సూచన లు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్యామలా దే వి, రాజేశ్వర్, ఆదిలాబాద్ ఆర్డీ ఓ స్రవంతి, నీటి పారుదల శా ఖ ఎస్ఈ విశ్వ కళ్యాణ్, ఇంజ నీర్లు, తహసీల్దార్లు రాజేశ్వరి, శ్రీనివాస్, అగ్ని మాపక, వైద్య, రెవెన్యూ ఇతర శాఖల అధి కా రులు తదితరులు పాల్గొన్నా రు.



# కన్నుల పండుగగా గోదా రంగనాథుల కళ్యాణం

**అశేష భక్త వాహిని మధ్య జరిగిన కళ్యాణోత్సవం**

**రంగనాథుల నామస్మరణతో మార్మోగిన దేవరకోట**



# రాష్ట్రస్థాయి గిరిజన క్రీడల వి జేతలను అభినందించిన పిఓ

**ఉట్నూర్, జనవరి 13, (ప్రజా జ్యోతి)**

ఇటీవల ఏటూనగరంలో జరి గిన రాష్ట్ర స్థాయి గిరిజన క్రీడో త్సవాల్లో విజేతలను ఐటిడిఏ పిఓ యువరాజ్ మర్మాట్ అభి నందించారు. మంగళవారం ఉ ట్నూరులోని కార్యాలయంలో పోటీల్లో గెలుపొందిన కప్పుల ను అందజేసిన సందర్భంగా అ యన పీడీ,పీఈటీలు ప్రధానో పాధ్యాయులు అధికారులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఐటిడిఏ ఉట్నూర్-1 క్రీడా కారులు అన్ని క్రీడాంశాల్లో స త్తా చాటడం ఆనందంగా ఉంద న్నారు. అథ్లెటిక్స్ లో 16 బంగా రం 12 వెండి 11 కవచం పథ కాలు సాధించాను అన్నారు. ఆర్చరీలో రెండు బంగారం, నా లుగు వెండి, రెండు కవచ పథ కాలు గెలుపొందారని చెప్పా రు, ఖో ఖో లో 14 ,17 ఏళ్ల వి భాగం బాలురు జట్లు వాలీబా ల్ 14 ఏళ్ల విభాగం బాలికల జట్లు విజేతలుగా నిలిచి బం గారు పతకాలను సాధించాల ని పేర్కొన్నారు, ఎన్ని కాయిట్లో ఒక బంగారం రెండు వెండి ఒక కవచ పథకాలు గెలుపొందా రని, ఎన్ని కాయిట్లో ఒక బంగా రం రెండు వెండి ఒక కవచ పథకాలు గెలుపొందారని వివరించారు, క్యారమ్స్ లో రెండు బంగారం ఒక కవచం పథకం సాధించారని తెలిపారు చెస్లో ఒక బంగారం రెండు వెండి ఒక కవచం పథకాలను అందుకున్నారని చెప్పారు, కబడ్డీ బాలురు విభాగంలోనూ ద్వితీయ స్థానంలో నిలిచారని తెలిపారు,ఐటిడిఏ ఉట్నూర్ జట్లు అన్ని క్రీడాంశాల్లోనూ రాణించి విజేతలుగా నిలిచారని పేర్కొన్నార

# కన్నుల పండుగగా గోదా రంగనాథుల కళ్యాణం



**నిర్మల్, జనవరి 13 (ప్రజా జ్యోతి ):** నిర్మల్ జిల్లా కేంద్రంలోని అతి పురాతనమైనటువంటి దేవరకోటలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మంగళవారం సాయంత్రం గోదా రంగనాథుల కళ్యాణ ఉత్సవము నిర్వహించారు. వేద పండితులు వైష్ణవ ఆగమన శాస్త్రం ప్రకారం ప్రథమంగా విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం క్రతువును నిర్వహించారు. మానవ కళ్యాణం దంపతుల ఆనందానికి వంశాభివృద్ధికి ఎలా దోహద పడుతుందో అలాగే ఆ భగవంతుల కళ్యాణం చేసినప్పుడు ఈ జగత్ లో నివసిస్తున్న ప్రతి ప్రాణి సుభిక్షశీగా ఉంటుంది అని వేద పండితులు వివరించారు. గోదా రంగనాథుల కళ్యాణ విశిష్టత గురించి ప్రధాన ఆచార్యులు వివరించడం జరిగింది. వధూవరుల ప్రవరను చదువుతూ గోదా రంగనాథుల కుటుంబ గొప్ప దనాన్ని వివరించారు. ఈ గోదా రంగనాథుల కళ్యాణ మహోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. గత నెల రోజులుగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న ధనుర్మాస కార్యక్రమాలు చాలా అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమం అనంతరం మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు నవీన్, వేద పండితులు, ఆలయ కమిటీ చైర్మన్ ఆమెడ శ్రీనివాస్ దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# అడిగిన వెంటనే బోరు వేయించిన బోథ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి - ఆడే గజేందర్

**నేరడిగొండ జనవరి 13 ప్రజాజ్యోతి :** నేరడిగొండ మండలంలోని కుంటాల (కే) గ్రామంలో తాగునీటి ఇబ్బందులు ఉన్నాయని గ్రామ మహిళలు ఆడే గజేందర్ దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించిన ఆయన ఇచ్చిన మాట ప్రకారం నేడు బోరు వేయించారు. దీంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ "ప్రజల మౌలిక అవసరాలే మా ప్రథమ లక్ష్యం గ్రామస్తుల అవసరాలను గుర్తించి వెంటనే స్పందించడం మా బాధ్యత" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గ్రామ సర్పంచ్ కుమారుడు వంశీ, కిష్టాపూర్ సర్పంచ్ జితేందర్ సింగ్ సోలంకి,రోల్ మామడ సర్పంచ్ తొడసం శంకర్,యాపాల్ గూడ సర్పంచ్ మండాడి క్రిష్ణ,కొరిటికల్ సర్పంచ్ ఆత్రం భీం రావు,కుంటాల (బి) సర్పంచ్ ఆత్రం గంగారాం,బిక్కు గ్రామ నాయక్, గ్రామ పెద్దలు,బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తిత్రే నారాయణ్ సింగ్,మాజీ సర్పంచ్ అశోక్,మాజీ సర్పంచ్ రాథోడ్ కమల్ సింగ్,ఆడే రమేష్ బానోత్ వసంత్ రావు,ఆత్రం రఘునాథ్,కళ్యాణ్,విక్రమ్,నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి,యండి సద్దాం,మాజీ పాక్స్ చైర్మన్ మందుల రమేష్,ఆత్మ డైరెక్టర్ కుంట శంకర్,మహిపాల్,బుక రాములు,మురళి గౌడ్,కపిల్ దేవ్,గట్టు అశోక్,మార్కండేయ,మహేష్,రాములు,భీమా భూచన్న,శంషోద్దీన్,ఖాజా భాయ్, మార్కండేయ తదితరులు ఉన్నారు.



# బొరిగాంలో ఉత్సాహంగా ప్రారంభమైన 'బి.పి.ఎల్ సీజన్-4' క్రికెట్ పోటీలు

**, నేరడిగొండ జనవరి 13( ప్రజా జ్యోతి):** నేరడిగొండ మండలంలోని బొరిగాం గ్రామంలో బొరిగాం ప్రీమియర్ లీగ్ (బీపీఎల్) సీజన్-4 క్రికెట్ టోర్నమెంట్ ఉత్సాహంగా ప్రారంభమైంది. గ్రామ యువతలో క్రీడా ప్రతిభను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఈ పోటీలను నిర్వహించారు. మంగళవారం జరిగిన ప్రారంభ కార్యక్రమంలో ఎంపిటిసి అభ్యర్థి రాథోడ్ ఫుల్ సింగ్ ముఖ్య అతిథిగా పాల్గొని టాస్ వేసి బ్యాటింగ్ చేసి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఖఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత యువతలో అపారమైన క్రీడా ప్రతిభ ఉందని, ఇలాంటి టోర్నమెంట్లు ఆ ప్రతిభను వెలికితీయడానికి ఉపయోగపడతాయని అన్నారు. క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం, క్రమశిక్షణను పెంపొందిస్తాయని యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకుడు పవర్ మున్నా మహారాజ్, ఉప సర్పంచ్ సంగీత భాయ్, కరోబరి దేవిదాస్, దవ్ సోహన్ మహారాజ్, గేరియా సుదరసింగ్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, యువకులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై క్రీడాకారులను ఉత్సాహపరిచారు. బీపీఎల్ సీజన్-4 మ్యాచ్‌లతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.





# వాలీబాల్ టౌర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నేరడిగొండ జనవరి 13 (ప్రజా జ్యోతి ):** నేరడిగొండ మండలంలోని వెంకటపూర్ గ్రామంలో యువకులు నిర్వహించిన నాయక్ యూత్ వాలీబాల్ టౌర్నమెంట్ ముగింపులో ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గెలుపొందిన మొదటి బహుమతి కుంటాల కె వారికి రూ. 10,111/- మరియు రెండవ బహుమతి జీడిపల్లి వారికి రూ. 7,111/- ల బహుమతులను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,యువకులు క్రీడల్లో రాణించాలని, ఎలాంటి సహాయసహకారాలు కావాలన్న అన్నాల అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుపేద ప్రజలకు ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు

## డెడ్రా గ్రామంలో కంటి సమస్య లతో బాధపడుతున్న 11 మం దికి కంటి చికిత్సలు

## ఉచితంగా 6 గురికి కంటి ఆప రేషన్లు, 5 గురికి చికిత్స

## జిల్లా ఎస్పీకి జీవితాంతం రుణ పడి ఉంటామని కృతజ్ఞతలు తెలియజేసిన డెడ్రా గ్రామ ప్రజ లు

## డెడ్రా నుండి ఆదిలాబాద్ కు ఉచితంగా తీసుకువచ్చి శస్త్ర చికిత్స చేసి తిరిగి వారి గ్రామా లకు చేరవేత

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 13, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లాలోని అత్యం త మారుమూల ప్రాంతాలలో ఒకటైన, ఒకప్పుటి సంఘ విద్రో హశక్తులకు సహాయం అందించ చి అభివృద్ధికి నోచుకోని గ్రామా లలో ఒకటైన డేడ్రా గ్రామము లో గత 3 న నిర్వహించిన ఉ చిత వైద్య శిబిరం లో కంటి స మస్యలతో బాధపడుతున్న 11 మందినీ గుర్తించారు. ఈ ఆదివాసీలకు ఎవరు కూడా స హాయం చేయని పక్షంలో, వారి కి అండగా, తోడుగా వారికి నేనున్నాను అంటూ ముందు కు వచ్చిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ 11 మంది లో 5 మందికి కంటి సమస్యల నివారణ మందులు అందజేసి మిగతా 6 గురు కనక గోవింద్ రావు (58) కూడిమేత పారు బాయి, (63)శశికళ బాయి (6 5), కుడిమెత భీమ్ రావు (5 8), కుడిమెత జ్యోతి రామ్, (6 7), కుమ్ర దాత్రు (63) వారి కి ఆదిలాబాద్ పట్టణంలోని ప్ర ముఖ కంటి వైద్యశాల ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రి వారి సౌజ న్యంతో ఉచితంగా కంటి ఆప రేషన్ చేయించి, మందులు అందజేశారు. మారుమూల ప్రాంతం కావడంతో రవాణా వసతులు లేని డెడ్రా గ్రామము నుండి హాస్పిటల్ కి రవాణా సౌకర్యాలు కల్పించారు. ఈ చ ర్యకు డెడ్రా గ్రామ ప్రజలు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎ స్ కి జీవితాంతం రుణపడి ఉం టామని తమ కృతజ్ఞతలు తె లిపారు. ఈ కార్యక్రమంలో ఎ ల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి డా క్టర్లు ప్రియాంక గైక్వాడ్, మాధు రి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ టి. రంజిత్ కుమార్, పోలీసు అసో సియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్ననాటి నుంచే రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలి

**రెబ్బెన పోలీస్ శాఖ రోడ్డు భద్రత అవగాహన**



**ఆసిఫాబాద్, జనవరి 13 (ప్రజాజ్యోతి):** రెబ్బెన మండల గంగాపూర్ గ్రామంలో రోడ్డు భద్రత కార్యక్రమం రెబ్బెన ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకటకృష్ణ ఏర్పాటు చేశారు. ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. వాటికి ప్రధాన కారణం మన నిర్లక్ష్యం. ట్రాఫిక్ నిబంధనలు మనకు శిక్షలు వేయడానికి కాదు, మన ప్రాణాలను కాపాడటానికి రూపొందించబడ్డాయి. అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారు సీటుబెల్ట్ తప్పక వాడాలి. మద్యం సేవించి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరం ఇది కేవలం చట్టవిరుద్ధమే కాదు, ప్రాణాంతకం కూడా. అధిక వేగం, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం, రాంగ్ రూట్‌లో వెళ్లడం వంటి అలవాట్లు ప్రమాదాలకు దారి తీస్తున్నాయి. ఒక చిన్న తప్పు మన జీవితాన్నే కాకుండా, ఇతరుల జీవితాలను కూడా నాశనం చేయగలదు. తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్ననాటి నుంచే రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలి. రోడ్డు భద్రత ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదుమనందరి బాధ్యత. 'నేను జాగ్రత్తగా ఉంటే, ఇంకొకరి ప్రాణం కాపాడినట్టే' అనే భావన ప్రతి ఒక్కరిలో ఉండాలి. మన తెలంగాణను ప్రమాదరహిత రాష్ట్రంగా మార్చేందుకు అందరం కలిసి పని చేద్దాం. రోడ్డు నిబంధనలు పాటిద్దాం ప్రాణాలను కాపాడుకుందాం. ఈ కార్యక్రమం లో గంగాపూర్ గ్రామ సర్పంచ్ వెంకటేశం చారి ఉపసర్పంచ్ ఇస్తారి మరియు గ్రామ యువత మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల సూర్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

**మంచిర్యాల, 13, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లా కేంద్రం లోని సూర్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ 2026-క్యాలెండర్ ను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా నిర్వహించిన అసోసియేషన్ సమావేశం లో పలు అంశాలపై , సూర్య నగర్ లో అభివృద్ధి పనులపై ప్రత్యేక నిర్ణయాలు తీసుకున్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సూర్య నగర్ లోని ప్రజలతో పాటు మంచిర్యాల జిల్లా ప్రజలకు,రాజకీయ నాయకులకు ,అధికారులకు సూర్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు ,సంక్రాంతి అలగే ముందస్తు ఉగాది శుభాకాంక్షలను తెలిపారు . ప్రజలందరు సుఖ ,శాంతులతో వారి కుటుంబాలతో ఆనందంగా ,సంతోషంగా ఉన్నదాలని కోరారు . ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఆకుల దిలీప్, గౌరవ అధ్యక్షులు కటకం మల్లయ్య, ఆకుల పోశం, కొప్పుల లచ్చన్న, ప్రధాన కార్యదర్శి మియాపూర్ వీరాచారి, ఉపాధ్యక్షులు ఆడెపు చంద్రమౌళి, కోశాధికారి చిట్ట లక్ష్మీనారాయణ, జాయింట్ సెక్రెటరీ బొమ్మకంటి కృష్ణ, ఉపాధ్యక్షులు కారుకూరి శ్రీనివాస్, కార్యదర్శి బోనాల శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శి బొడ్డు రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ సుంచు రాజమౌళి, పాలమాకుల వెంకటరెడ్డి, పత్తిపాక అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాభివృద్ధికి,గ్రామ సమస్యలపై ప్రత్యేక దృష్టి:నాగుల స్నేహజ



**ఆసిఫాబాద్, జనవరి 13 (ప్రజాజ్యోతి):** గ్రామాభివృద్దే వారి ధ్యేయం అంటున్న నూతన సర్పంచ్ చునర్కార్ సతీష్,ఉప సర్పంచి ముండే దీపక్ ల ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని 4వ వార్డ్ యందు వార్డ్ మెంబర్ నాగుల స్నేహజ ఆధ్వర్యంలో విద్యుత్ ద్వీపాల ఏర్పాటు పనులు చేయించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ..గ్రామాభివృద్ధికి,గ్రామ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెడతామని,పంచాయతీలో ప్రజలకు ఏ సమస్యలు వచ్చినా పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. వీరితో పాటు గ్రామపంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. వాంకిడి మండల కేంద్రం లోని శివాలయం వీధి లో గల బోరింగ్ కు మరమ్మత్తు లు చేపించడం జరిగింది. 3వ వార్డు ప్రజలకు తాగు నీరు, డ్రైనేజీ, లైటింగ్ లేకపోవడం వంటి గ్రామ పంచాయతీ పరిధి సమస్యలు ఉంటే సర్పంచ్ సూచనలు,ఆదేశాల మేరకు మీవాడల లోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఇటంకర్ రాము 3వ వార్డు సభ్యుడు తెలిపారు.



## గంభీరావుపేట్ సర్పంచ్ కు సన్మానం

**ఆసిఫాబాద్, జనవరి 13 (ప్రజాజ్యోతి):** తిర్యాని గంభీరావుపేట్ నూతన సర్పంచిగా గెలుపొందిన జుమ్మిడి క్రిష్టయ్యను నేతకాని కుల బాంధవులు, అంబేద్కర్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు ఆయనను అభినందించారు. కార్యక్రమంలో దుర్గం రాజయ్య, పగిడి మోహన్, జాడి భూమయ్య, దుర్గం పవన్, బోర్లకుంట వెంకటేష్,రామ్ టెన్కి నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## డి ఏ ప్రకటన పై ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రులకు కృతజ్ఞతలు

**మంచిర్యాల జిల్లా టీఎన్జీవో సంఘం నాయకులు**




**మంచిర్యాల, 13, జనవరి ( ప్రజా జ్యోతి : :** ఎంతో కాలంగా ఉద్యోగులు, పెన్షనర్లు ఎదురుచూస్తున్న కరువువ భత్యం డిఏ ను 3.64 శాతం ను విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టు విక్రమార్క కు యావత్ మంత్రిమండలి సభ్యులకు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, ఉన్నతాధికారులకు తెలంగాణ ఎన్జీవోల సంఘం మంచిర్యాల జిల్లా పక్షాన హర్షాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనంలోకి తీసుకొని క్రింది స్థాయిలో ఎంత ఆందోళనలో ఉద్యోగులు ఉన్నప్పటికీ టీఎన్జీవో సంఘంగా ఉద్యోగులకు సర్ది చెబుతూ ప్రభుత్వానికి అండగా ఉంటూనే ఉద్యోగులక హక్కుల సాధనలో అలుపెరగకుండా పనిచేస్తూ అంచలంచెలుగా సమస్యలను పరిష్కరించుకుంటూ ముందుకెళ్తున్నామన్నారు . త్వరలోనే ముఖ్యమంత్రి ని కలిసి ఉద్యోగుల హెల్త్ కార్డులు, సీపీఎస్ రద్దు తదితర పెండింగ్ సమస్యలన్నింటిని కూడా పరిష్కరించాలని కోరుతామని టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి, కార్యదర్శి భూముల రామ్మోహన్ లు తెలిపారు . ఈ కార్యక్రమంలో సంఘం రామ్మోహన్ కేంద్ర సంఘం కార్యదర్శి, పొన్న మల్లయ్య అసోసియేట్ అధ్యక్షుడు, శ్రీపతి బాపు రావు కోశాధికారి సతీష్ లు పాల్గొన్నారు.

## వాటర్ సర్వీసింగ్ సెంటర్ ప్రారంభించిన రాజంపేట సర్పంచ్

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 13 ప్రజా జ్యోతి:** రాజంపేట గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ సర్వీసింగ్ సెంటర్‌ను రాజంపేట సర్పంచ్ బుర్స పోచయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందుబాటులోకి రావడం ఆనందకరమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నిసార్ అహ్మద్, టౌన్ ప్రెసిడెంట్ అహ్మద్ బిన్ హమీద్, వాటర్ సర్వీసింగ్ సెంటర్ యజమాని అభిషేక్, నాయకులు భూషణ్, శ్రీరామోజు రాజేష్, అర్బాన్, శ్రీయంత్, అన్వార్ సయ్యద్ తదితరులు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధి, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు గ్రామపంచాయతీ నిరంతరం కృషి చేస్తుందని సర్పంచ్ తెలిపారు.



## శ్యామ్ నాయక్‌కు, మార్కెట్ కమిటీ చైర్మన్–సభ్యులకు శాలువాలతో సన్మానం

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 13 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో గురువారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్‌తో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల మంగ, ఆత్మ చైర్మన్ గడ్డల సత్యన్న, డైరెక్టర్లు గాజుల జక్కయ్య, వైరగడే మారుతి, మొర్లె విశ్వనాథ్‌లను బూరుగూడ మాజీ సర్పంచ్ మణికొండ సంతోష్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాపారవేత్త గాజుల అశోక్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మణికొండ సంతోష్ మాట్లాడుతూ నూతనంగా నియమితులైన మార్కెట్ కమిటీ పాలకవర్గం సమన్వయంతో కలిసి కట్టుగా పనిచేసి ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ పరిధిలో రైతుల సంక్షేమం, వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు

## మహిళలపై అనేక దాడులు జరుగుతున్నాయి:డివైఎఫ్ఐ

**మహిళలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రక్షణ కల్పించాలి**

**మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి**

**డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు: టీకానంద్**

**ఆసిఫాబాద్, జనవరి 13 (ప్రజాజ్యోతి):** సంక్రాంతి క్రీడా ఉత్సవాలు భాగంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో వాంకిడి మండలం నవేదరి గ్రామంలో నిర్వహించిన ముగ్గుల పోటీ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు టీకానంద్,ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి నంది పద్మ, నవేదరి గ్రామపంచాయతీ సర్పంచ్ అడ అరుణతో కలసి పాల్గొని మాట్లాడారు... మహిళలపై అనేక దాడులు జరుగుతున్నాయని బిజెపి ప్రభుత్వం వచ్చినప్పటినుండి ఎక్కువగా దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. హత్యలు జరుగుతున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి దాదాపు 240కు పైగా మహిళలపై దాడులు జరగాయని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు.తెలంగాణా సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతికంగా నిలిచే సంక్రాంతి పండుగ మహిళలతో కలిసి జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల కోసం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి అన్నారు నిరుద్యోగ భృతి చెల్లించాలని కోరారు. డివైఎఫ్ఐ ఉద్యోగం ఉపాధి నిరుద్యోగంపై పోరాటం చేస్తుందని పేర్కొన్నారు.



## పెరిక సమాజ అభివృద్ధి కి అందరూ కృషి చేయాలి

**జన్నారం,జనవరి13(ప్రజాజ్యోతి):** పెరిక సమాజాభివృద్ధికి పెరిక కులస్తులు అందరూ ఐక్యంగా ఉండి ముందుకు సాగాలని పెరిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొడ్డు శంకర్ అన్నారు.పురగిరి క్షత్రియ పెరిక సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ను మంగళవారం మండల కేంద్రంలోని ఏ ఆర్ ఎస్ కళాశాల ఆవరణలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు బొడ్డు శంకర్ మాట్లాడుతూ, పురగిరి క్షత్రియ పెరిక సంఘం ఐక్యత, సంస్కృతి, సంప్రదాయాలను భావి తరాలకు అందించడంలో ఇలాంటి క్యాలెండర్లు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. సమాజ అభివృద్ధికి సంఘ సభ్యులు అందరూ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల అధ్యక్షులు ఎంబడి సత్యం మాట్లాడుతూ సంఘం చేపడుతున్న సామాజిక, సేవా కార్యక్రమాలు ప్రజల్లో మంచి గుర్తింపు పొందుతున్నాయని తెలిపారు. రానున్న రోజుల్లో యువతను ముందుకు తీసుకెళ్లే కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గడ్డం శ్రీనివాస్,ఆకుల రాజేందర్, కరుకూరి చంద్ర మౌళి, బొడ్డు తిరుపతి, సింగతి మురళి,



వడ్డే రాజమౌళి, అక్కల రమేష్ , విశ్వం అడ్వకేట్ జన్నారం మండల సంఘ నాయకులు ముత్యం సతీష్ , బెడద గోపాల్, కుదిరే వెంకన్న, పేరం శ్రీనివాస్ , తోట లచ్చన్న, కానిగంటి లక్ష్మణ్ వర్మ, దాసరి తిరుపతి , బొలిశెట్టి భూమన్న, పోషన్న , దేవన్న, రాజేందర్ , హరీష్ , సాయి, యువకులు పాల్గొని క్యాలెండర్ ఆవిష్కరణను విజయవంతం చేశారు. కార్యక్రమం అంతా ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.

## అక్రమాలకు పాల్పడే ప్రజాప్రతినిధుల ఖాతాలకే ఆటో కట్ విధానం అమలు చేయాలి

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 13 ప్రజా జ్యోతి:** ప్రజాపాలన ప్రభుత్వానికి నిజంగా ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉంటే, సామాన్యులపై చలాన్ల పేరుతో భారం మోపడం మానేసి అక్రమాలు, అవినీతి, దోపిడీలకు పాల్పడే ప్రజాప్రతినిధుల బ్యాంక్ అకౌంట్లను బాధ్యతతో అనుసంధానం చేయాలని సీపీఐ (ఎంఎల్) రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి గోగార్ల తిరుపతి డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధులు ఎన్నికల సమయంలో సమర్పించే అఫిడవిట్లకు వారి బ్యాంక్ ఖాతాలను అనుసంధానం చేసి, వారు అధికారంలో ఉన్న కాలంలో ఏ అవినీతి, అక్రమం లేదా ప్రజాధన దుర్వినియోగానికి పాల్పడితే ఆ నష్టాన్ని ఆటోమేటిక్‌గా వారి ఖాతాల నుంచే కట్ అయ్యే విధమైన వ్యవస్థను ప్రభుత్వం తీసుకురావాలని ఆయన సూచించారు. సామాన్య ప్రజల దగ్గర డబ్బులు వసూలు చేయడమే పాలన కాదని, ముందుగా వారికి



అవసరమైన రోడ్లు, మౌలిక వసతులు, భద్రత, జీవన సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని తెలిపారు. ప్రజలను శిక్షించే విధానం కాకుండా ప్రజలను రక్షించే విధానమే నిజమైన ప్రజాపాలన అని స్పష్టం చేశారు. ప్రభుత్వానికి నిజంగా ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే అధికారుల అవినీతి, ప్రజాప్రతినిధుల అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సామాన్యుల బ్యాంక్ అకౌంట్లను చలాన్ల కోసం అనుసంధానం చేయడం కాదు, ప్రజల సొమ్మును దోచుకునే ప్రజాప్రతినిధుల అకౌంట్లనే అనుసంధానం చేయాలని గోగార్ల తిరుపతి పేర్కొ

## విఆర్ఏ గా కారుణ్య నియామకం

**ఆసిఫాబాద్, జనవరి 13 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన ఎమ్మార్వో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ అసిస్టెంట్ చ.(ద).వు.ని... ఉన్నారని బాధితుడు దుర్గం శ్రీనివాస్, ప్రజల నుంచి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బాధితుల కథనం ప్రకారం... ఆ జూనియర్ అసిస్టెంట్




కిష్టాపూర్ గ్రామానికి చెందిన వారని తండ్రి మరణానంతరం విఆర్ఏ గా కారుణ్య నియామకం ద్వారా రెబ్బెన ఎమ్మార్వో ఆఫీస్ లో విధుల్లో చేరరని తెలుస్తుందన్నారు. తదునంతరం ఆ జూనియర్ అసిస్టెంట్ ఓపెన్ ఇంటర్,డిగ్రీ పూర్తి చేశారని సమాచారం ఉందన్నారు.ఆ తరువాత తెలంగాణ ప్రభుత్వం చాలా కాలంగా ఎమ్మార్వో ఆఫీస్ లలో పని చేస్తున్న విఆర్ఏ లకు విద్య అర్హతలకు అనుగుణంగా రెగ్యులర్ చేస్తూ ఉద్యోగం ఇచ్చారని ఆరోపణలు లేకపోలేదని అన్నారు. ఈ విధంగా రెబ్బెన ఎమ్మార్వో ఆఫీస్ లో పని చేస్తున్న ఓ జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం పొందరని పుకార్లు వినిపిస్తున్నాయి. అతనికి చదవడానికి కొంచం వచ్చిన,రాయడానికి,ఫైల్స్ మూవ్ చేయడానికి రాదని ప్రజల నుంచి,బాధితుల నుంచి ఆరోపణలు వస్తున్నాయి.అందుకే ఆ జూనియర్ అసిస్టెంట్ ని చాలా కాలంగా అదే ఆఫీసులో పని చేస్తున్న,అవినీతి అక్రమాలు చేస్తున్నరని ప్రజల నుంచి,భూ బాధితుల నుంచి విమర్శలు వస్తున్న వేరే చోట బదిలి చేయటం లేదనేది గమనార్హం.దుర్గం.శ్రీనివాస్ అనే యువ రైతు మరియు ఆర్టీఐ ఆక్టివిస్ట్ దుర్గం.జానయ్య ఎమ్మార్వో ఆఫీస్ జూనియర్ అసిస్టెంట్ అక్రమంగా రేషన్ కార్డ్ కలిగి ఉన్నారని,చాలా కాలంగా ఒక్క చోటనే పని చేస్తున్నారని,అక్రమంగా ఇన్కమ్ సర్టిఫికెట్స్ తీసుకుంటున్నారని మరియు కిష్టాపూర్ గ్రామంలో 3.00 ఎక్కరాముల ప్రభుత్వ భూమిని పట్టా చేసుకున్నారని తీవ్రస్థాయిలో ఆరోపించారు. దుర్గం శ్రీనివాస్ ఆరోపణల తరువాత దుర్గం జానయ్య జూనియర్ అసిస్టెంట్ ని వేరే చోట బదిలీ చేశారనే సమాచారం ఉన్న పైరవీలు ద్వారా రెబ్బెన ఎమ్మార్వో ఆఫీస్ లోనే ఉండే ప్రయత్నం చేస్తున్నారని భావిస్తున్నారు.దుర్గం శ్రీనివాస్ ఆరోపణలు చేసిన జూనియర్ అసిస్టెంట్ ఈ జూనియర్ అసిస్టెంట్ ఒక్కటే కావచ్చు అని ప్రజలు గుసగుసలాడుతున్నారు.రాయలేని జూనియర్ అసిస్టెంట్ అధికారులకి గిఫ్ట్ అందించడానికి ఉపయోగపడుతున్నాడేమోనని ప్రజలలో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలి:ఎస్పీ

**జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు "అరైవ్ అలైవ్ కార్యక్రమం**

**13 నుండి ఈ నెల 24 వరకు నిర్వహణ**

**ప్రజల రక్షణ, భద్రత యే పోలీస్ శాఖ ముఖ్య ఉద్దేశ్యం**

**ఆసిఫాబాద్, జనవరి (ప్రజాజ్యోతి):** రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా రాష్ట్ర డీజీపీ గారి ఆదేశాల మేరకు "అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతా కార్యక్రమాన్ని జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ నితిక పంత్ తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ అధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ నిర్వహిస్తున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల అమూల్యమైన ప్రాణాలు కోల్పోతున్న దృష్ట్యా ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రతా నియమాలను విధిగా పాటించాలని సూచించారు. ప్రత్యేకంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, అలాగే నాలుగు చక్రాల వాహనాలు నడిపే వారు సీట్ బెల్ట్ వినియోగించాలి అని తెలిపారు. హెల్మెట్, సీట్ బెల్ట్ వంటి భద్రతా చర్యలు ప్రమాదాల సమయంలో ప్రాణాపాయం నుంచి రక్షణ కల్పిస్తాయని వివరించారు. అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ ఉపయోగించడం, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం వంటి చర్యల వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వీటికి దూరంగా ఉండాలని ఎస్పీ సూచించారు. అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతా కార్యక్రమం ఈ రోజు నుండి ఈ నెల 24వ తేదీ వరకు కొనసాగుతుందని, ఈ సందర్భంగా అవగాహన కార్యక్రమాలు, తనిఖీలు



నిర్వహిస్తూ ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం కల్పిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనాలు నడిపి, రోడ్డు భద్రతా నియమాలను పాటించి సురక్షితంగా గమ్యానికి చేరుకోవాలని, ప్రజల భద్రత యే పోలీస్ శాఖ ముఖ్య ఉద్దేశమని జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపీఎస్ అన్నారు.

జిల్లా లో "అరైవ్ అలైవ్ " కార్యక్రమం వివరాలు

1.రెబ్బెన ఎస్సై - గంగాపూర్

2.కాగజనగర్ రూరల్(ఎస్సై) - కోయవాడ, బారేగూడ

3.తిర్యాని(ఎస్సై) - సుంగాపూర్ 4.కౌటాల(ఎస్సై,ఎస్సై కౌటాల, తలోడి 5.సిర్పూర్ టీ (ఎస్సై)- సిర్పూర్ టీ 6.పెంచికల్ పేట్ (ఎస్సై)- ఎల్లూర్, ఎల్కపల్లి, పెంచికల్ పేట్ 7.చింతల మానేపల్లి(సీఐ కౌటాల, ఎస్సై చింతలమానేపల్లి- డబ్బా, బాబాపూర్, బాలాజీ అనుకోడా 8.కేరమేరి(ఎస్సై) - కేస్లాగూడ, కొఠారి, సాకడ 9.సిర్పూర్ యు ( ఎస్సై జైనూర్,ఎస్సై సిర్పూర్ యూ మండల కేంద్రం 10. కాగజ్ నగర్ టౌన్ (డిఎస్పీ కాగజ్ నగర్,ఎస్సై కాగజ్ నగర్ టి,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ భవన్, కాగజ్నగర్ టౌన్ 11.ఆసిఫాబాద్ టౌన్(డిఎస్పీ - వహిదుద్దీన్,సీఐ మోతుగూడని పేర్కొన్నారు.

# హామీ నెరవేర్చిన శ్యామ్ నాయక్ -

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 13 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ మంగళవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి మార్నింగ్ వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని కంచుకోట, ఓల్డ్ పోస్ట్ ఆఫీస్, కంట కాలనీ తదితర కాలనీల్లో పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. కాలనీల్లో నివసిస్తున్న ప్రజలను పలకరించిన శ్యామ్ నాయక్ తాగునీరు, డ్రైనేజీ, రహదారుల పరిస్థితి, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం హడ్కో కాలనీలో హనుమాన్ మందిరం సమీపంలో ప్రజల సౌకర్యార్థం గతంలో ఇచ్చిన హామీ మేరకు తాగునీటి సమస్య పరిష్కారానికి ఏర్పాటు చేసిన బోర్‌వెల్‌ను కొబ్బరికాయ కొట్టి మోటార్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్యామ్ నాయక్



మాట్లాడుతూ.. ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు. పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల కోసం తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మంగ, ఆత్మ చైర్మన్ గడ్డల సత్తయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మారుతి పటేల్, విశ్వనాథ్, సీనియర్ నాయకులు ఎం.డి.నిజాం, శ్రీకాంత్, మెంగ్రే మోహన్, వెంకటేష్, బాలేష్, శశి తదితరులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**జైపూర్: జనవరి 13 (ప్రజా జ్యోతి):** జైపూర్ మండలంలోని మిట్టపల్లి గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు,అనారోగ్యంతో బాధపడుతున్న బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ( సి.ఎం.ఆర్.ఎఫ్) కింద చెక్కుల సర్పంచ్ కామెర మనోహర్ అందజేశారు,మిట్టపల్లి గ్రామానికి చెందిన జునుగురి అజయ్ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా సి.ఎం.ఆర్.ఎఫ్ సహాయ నిధి కింద రూ.55,000 మంజూరు కావడంతో బాధితులకు సర్పంచ్ అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మనోహర్ మాట్లాడుతూ, మిట్టపల్లి గ్రామంలో ఇప్పటివరకు అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు సి.ఎన్.ఆర్.ఎఫ్ సహాయనిది ద్వారా సుమారు రూ.60 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించడంలో ప్రభుత్వం కృషి చేసిందని తెలిపారు. నిరుపేద ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకోవడం వల్ల భారీ ఖర్చులు ఎదురవుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధిని వినియోగించుకోవాలని ఆయన సూచించారు.



# సంక్రాంతి వేళ చైనా మంజాపై సర్పంచ్ హెచ్చరిక



**జైపూర్ జనవరి 13: (ప్రజా జ్యోతి):** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పాఠశాలలకు సెలవులు రావడంతో విద్యార్థులు, చిన్నారులు ఇంటి సమీప ప్రాంతాల్లో పతంగులు ఎగురవేస్తున్న నేపథ్యంలో చైనా మంజా వినియోగంపై గ్రామ సర్పంచ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.జైపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామ సర్పంచ్ రామన్న చైనా మంజా అత్యంత ప్రమాదకరమైనదని,గతంలో దాని వల్ల పలువురు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు, మరికొందరు తీవ్రంగా గాయపడిన సంఘటనలు చోటుచేసుకున్నాయని ఆయన గుర్తు చేశారు.చైనా మంజా గాజు పొడి, నైలాన్‌తో తయారవుతుందని, ఇది మనుషులకు మాత్రమే కాకుండా పక్షులు, పశువులకు కూడా ప్రాణాంతకంగా మారుతుందని సర్పంచ్ తెలిపారు.ముఖ్యంగా ద్విచక్ర వాహనాలపై వెళ్లేవారు, నడిచే వారు ఈ మంజాకు చిక్కితే తీవ్ర ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు.ఈ నేపథ్యంలో చైనా మంజా విక్రయం, వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలని, ఎక్కడైనా అక్రమంగా అమ్మకాలు లేదా వినియోగం కనిపిస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని గ్రామ ప్రజలను కోరారు. అలాగే తల్లిదండ్రులు తమ పిల్లలకు చైనా మంజా వల్ల కలిగే ప్రమాదాలపై ముందుగానే అవగాహన కల్పించాలని, భద్రమైన దారాలతోనే పతంగులు ఎగురవేయాలని సూచించారు.పండుగ ఆనందం ప్రాణాపాయంగా మారకూడదని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సర్పంచ్ విజ్ఞప్తి చేశారు. చైనా మంజా లేని, సురక్షితమైన పతంగి దారాలను మాత్రమే ఉపయోగించి సంక్రాంతిని ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు.

# మున్సిపల్ ఎన్నికల వేళ సుగుణక్క దూకుడు

**కాంగ్రెస్ పాలనతోనే సంక్షేమం -- సుగుణక్క**

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 13 ప్రజా జ్యోతి:** రాబోయే ఆసిఫాబాద్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపేలా డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క మంగళవారం ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని వార్డు నెంబర్--1లో పర్యటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మాజీ డీసీసీ అధ్యక్షులు విశ్వప్రసాద్‌తో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటా తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల సమస్యలను సుగుణక్క స్వయంగా పరిశీలించారు. ఈ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ పాలనలోనే ప్రజలకు నిజమైన సంక్షేమం అందుతుందని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పాలనల వల్ల ప్రజలు తీవ్రంగా నష్టపోయారని విమర్శించారు. ఈ పర్యటనలో పలువురు కాంగ్రెస్ నాయకులు, వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జాతీయ బాక్సింగ్ రింగ్‌లో కాగజ్‌నగర్ కుమార్తె సత్తా

**ధైర్యానికి పేరు వంగరి నితిక్ష నేషనల్ బాక్సింగ్‌లో వెండి పతకం విజేత**

**కాగజ్‌నగర్ రూరల్: జనవరి13 (ప్రజా జ్యోతి):** కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ పట్టణం డీఏవీ లక్ష్మీపత్ సింగానియా పబ్లిక్ స్కూల్ కి చెందిన ఏడవ తరగతి విద్యార్థిని వంగరి నితిక్ష జాతీయ స్థాయిలో తన సత్తా చాటింది. డిల్లీలో ఇటీవల నిర్వహించిన డీఏవీ జాతీయ క్రీడా పోటీలు--2025లో బాక్సింగ్ (అండర్-14, 48--50 కిలోల విభాగం)లో అద్భుతంగా పోరాడి వెండి పతకం సాధించి పాఠశాలకు, కాగజ్‌నగర్ ప్రాంతానికి గర్వకారణంగా నిలిచింది. చిన్న వయస్సులోనే అసాధారణమైన ప్రతిభ, క్రమశిక్షణ, పట్టుదలతో రాష్ట్ర స్థాయి పోటీలను దాటుకుని జాతీయ వేదికపై మెరిసిన నితిక్ష, బాక్సింగ్ రింగ్‌లో తన ధైర్యసాహసాలను చాటుతూ ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. ప్రతి బౌట్‌లోనూ ఆత్మవిశ్వాసంతో పోరాడిన ఆమె, నేషనల్ స్థాయిలో సిల్వర్ మెడల్ సాధించడం విశేషంగా నిలిచింది. ఈ విజయానికి ఆమె తల్లిదండ్రులు వంగరి రవి మరియు వంగరి సాగారికల పాత్ర కీలకమని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. "మహిళ" అనే పరిమిత భావనకు అతీతంగా, కుమార్తెను ఒక ధైర్యవంతమైన క్రీడాకారిణిగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో, అన్ని ఆర్థిక, శారీరక, మానసిక కష్టాలను ఎదుర్కొని నిరంతరం




ప్రోత్సహిస్తూ సరైన శిక్షణ అందించారని ప్రశంసించారు. తల్లిదండ్రుల సహకారం, శిక్షణ, నెతిక్ష కృషి కలసి ఈ గొప్ప విజయానికి దారితీసినట్లు తెలిపారు. డీఏవీ నేషనల్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో సిల్వర్ మెడల్ సాధించి పాఠశాలకు, జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చిన నెతిక్షను డీఏవీ పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు హృదయపూర్వకంగా అభినందించారు. భవిష్యత్తులో జాతీయ స్థాయితో పాటు అంతర్జాతీయ స్థాయిలో కూడా ఆమె మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# కాంగ్రెస్ పార్టీ ఐక్యతే ఆసిఫాబాద్ మునిసిపాలిటీ విజయం కీలు : సుగుణక్క



**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 13 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ మునిసిపాలిటీ ఎన్నికలకు సన్నద్ధతను పెంపొందించడానికి కాంగ్రెస్ పార్టీ ప్రధాన నాయకులు, కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం కుంరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో జరిగింది. ఈ సమావేశాన్ని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్యాం నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. సభకు ముఖ్య అతిథిగా కుంరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క హాజరై పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ప్రత్యేక అతిథిగా మాజీ డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు పాల్గొన్నారు. సుగుణక్క మాట్లాడుతూ, రాబోయే మునిసిపాలిటీ ఎన్నికలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని, ప్రతి వార్డు, ప్రతి బూత్ స్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలంగా నిలబెట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజా ప్రభుత్వ పాలనలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేసి, పార్టీపై విశ్వాసాన్ని మరింత పెంచాలని సూచించారు. అలాగే, ప్రజల సమస్యల పరిష్కారం కాంగ్రెస్ ప్రధాన లక్ష్యం అని, పట్టణ అభివృద్ధికి పార్టీ ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. సమావేశంలో స్థానిక నాయకులు, ముఖ్య కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పార్టీ విజయానికి కృషి చేయాలని సంకల్పించారు. సుగుణక్క ధీమా: "కాంగ్రెస్ శ్రేణులు ఐక్యంగా పనిచేస్తే ఆసిఫాబాద్ మునిసిపాలిటీలో ఘన విజయం ఖాయం."వారు పేర్కొన్నారు

# అక్రమ కలప స్వాధీనం

**జన్నారం,జనవరి13(ప్రజాజ్యోతి):** మండలం లోని కలమడుగు గ్రామంలో ముందస్తు సమాచారం మేరకు ఇంధనపెల్లి ఎఫ్ఆర్వో లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించగా అక్రమంగా నిల్వ ఉంచిన14 టేకు దుంగలను పట్టుకున్నట్లు ఎఫ్ఆర్వో లక్ష్మీనారాయణ తెలిపారు.పట్టుకున్న అక్రమ కలప విలువ సుమారు రూపాయలు అరవై వేల(60000)వరకు ఉంటుందని,ఇట్టి కలప వెంకటాపూర్ గ్రామానికి చెందిన రామడుగు వెంకటేష్ కు చెందినదిగా తెలిసింది.ఇతర వివరాల కోసం విచారణ చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్వో లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అక్రమ కలప రవాణా చేసిన ,నిల్వ ఉంచిన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్ల



కు అనధికార టేకు కలపను వాడకూడదని, యూపీవీసీ, డబ్ల్యూపీసీ లాంటి రెడీమేడ్ దర్వాజలను ,తలుపులను వాడుకోవాలని అన్నారు.ఈ సోదాలలో ఎఫ్ఎస్ఓ లు రవి, హనుమంతరావు,ఎఫ్.బి.ఓ లు రాజేశ్వర్,తన్వీర్,బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు



# మందమర్రి ఏరియాలో రిపబ్లిక్ డే, జాతర ఏర్పాట్లపై సమీక్ష.

**మందమర్రి, జనవరి 13(ప్రజాజ్యోతి):** మందమర్రి ఏరియా సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించనున్న రిపబ్లిక్ డే వేడుకలు, సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని ఏరియా జనరల్ మేనేజర్,ఎన్. రాధాకృష్ణ అధికారులను ఆదేశించారు.స్థానిక జి.ఎం కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో, సింగరేణి హై స్కూల్ గ్రౌండ్లో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించాలని తెలిపారు. అలాగే జనవరి 28 నుండి 31 వరకు ఆర్కే--01ఏ గని సమీపంలో జరగనున్న సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో పలు విభాగాల ఉన్నతాధికారులు, గనుల సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల సౌకర్యం కోసం నూతన హైమాస్ట్ లైట్లు

**గ్రామ అభివృద్ధిలో సర్పంచ్ రవీందర్ కృషి**

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 13 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ మండలంలోని కొత్తగూడెం చౌరస్తాలో సీఆర్ఎస్ఆర్ నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన అత్యాధునిక హైమాస్ట్ విద్యుత్ దీపాలను గుండి సర్పంచ్ జబరి రవీందర్ మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మీ సహకారం అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ జబరి రవీందర్ మాట్లాడుతూ.. గ్రామాన్ని మరింత సురక్షితంగా, సుందరంగా తీర్చిదిద్దే దిశగా హైమాస్ట్ లైట్లు కీలకంగా నిలుస్తాయని అన్నారు. ఇప్పటికే మోర్లే వెంకటి ఇంటి సమీపంలోని చౌరస్తాలో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొంటూ, రానున్న రోజుల్లో గ్రామంలోని ప్రతి ప్రధాన చౌరస్తాలో ఇలాంటి దీపాలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చందకడే సంతోష్, వార్డు సభ్యులు బట్టుపెల్లి ప్రవీణ్, రాస్పెల్లి మోహన్, జబరి రాజు, రాంటెంకి తిరుపతి, మాజీ పాక్స్ డైరెక్టర్ నారా ఆశన్నతో పాటు గ్రామస్తులు కోలే చిన్ను, తులసీరామ్, పాలక్ రావు, శ్రీనివాస్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలి:జలపతి రావు,మేంఘు

**ఆసిఫాబాద్, జనవరి 13 (ప్రజాజ్యోతి):** సంక్రాంతి పండుగను రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోలం సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు,సరండి గ్రామపంచాయతీ గ్రామ పటేల్ కోట్రంగే మేంఘుజి కోరారు.సంక్రాంతి పండుగ పల్లె వాసనలు, కుటుంబ సమ్మేళనం, ఆత్మీయ అనుబంధాల పునర్మిళనం అన్నారు.సంక్రాంతి ప్రయాణం ఆనంద ప్రయాణం కావాలని ఆకాంక్షించారు.నిర్లక్ష్యం చేయకుండా వాహనం నడపాలని, వేగం కాదు, భద్రతే నిజమైన గమ్యం అన్నారు.ప్రజలందరూ కుటుంబ సమేతంగా ఆనందోత్సాహాలతో ప్రేమాను రాగలతో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని వారు శుభాకాంక్షలు తెలియజేశారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పాఠశాలలకు సెలవులు రావడంతో విద్యార్థులు, చిన్నారులు ఇంటి సమీప ప్రాంతాల్లో పతంగులు ఎగురవేస్తున్న నేపథ్యంలో చైనా మంజా వినియోగంపై ఆందోళన వ్యక్తం చేశారు. చైనా మంజా ప్రమాదకరమైనదని తెలిపారు. గతంలో దాని వల్ల పలువురు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు లేకపోలేదన్నారు. ద్విచక్ర వాహనాలపై, నడిచే వారు మంజాకు ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని సంకోసించారు.చైనా మంజా విక్రయం, వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలని, అక్రమంగా అమ్మకాలు లేదా వినియోగం కనిపిస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని వారు సూచించారు. సంక్రాంతిని,కనుమ భోగి పండుగను ఆనందంగా, సురక్షితంగా రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలందరూ జరుపుకోవాలని ఆకాంక్షించారు.



## అక్రమంగా కలప రవాణా చేస్తే కఠిన చర్యలు. ఎఫ్ ఆర్ ఓ సుష్మారావు

**జన్నారం,జనవరి13(ప్రజాజ్యోతి) :** అక్రమంగా కలప రవాణా చేసిన నిలువచేసిన చట్టరీత్య కఠిన చర్యలు తీసుకుంటామని తాళ్లపేట రేంజ్ అధికారిని సుష్మారావు హెచ్చరించారు. ముందస్తు సమాచారం మేరకు మండలంలోని తపాలాపూర్ గ్రామంలో మంగళవారం రోజున అటవీ శాఖ సిబ్బందితో కలిసి ఆమె సోదాలు నిర్వహించారు. దావనపల్లి మల్లయ్య మరియు వాకటాపురం లింగన్న ఇళ్లల్లో సోదాలు నిర్వహించగా దావనపల్లి మల్లయ్య ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన రూపాయలు 15 వేల విలువగల అక్రమ కలప ను, మరియు వాకటాపురం లింగన్న ఇంట్లో సోదాలు నిర్వహించగా సుమారు రూపాయలు 28 వేల విలువగల అక్రమ కలపను స్వాధీనం చేసుకున్నట్లు ఎఫ్.ఆర్.ఓ సుష్మా రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అక్రమ కలప రవాణా చేసిన నిలువ ఉంచిన వారి వివరాలను అటవీ శాఖకు తెలియజేయాలని,సమాచారం అందించిన వారి వివరాలను గొప్పంగా ఉంచుతామని అన్నారు

## బెల్ట్ షాపులపై పోలీసుల దాడులు

భారీగా మద్యం స్వాధీనం

**రామకృష్ణాపూర్, జనవరి 13 (ప్రజా జ్యోతి):** రామకృష్ణాపూర్ పట్టణంలోని పలు కాలనీలలో అక్రమంగా నడుస్తున్న బెల్ట్ షాపులపై పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి భారీగా మద్యం స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో పలువురు బెల్ట్ షాప్ నిర్వాహకులపై కేసులు నమోదు చేసినట్లు రామకృష్ణాపూర్ ఎస్సై భూమేష్ తెలిపారు. గాంధీ నగర్, రామ్ నగర్, కనకదుర్గ కాలనీ, ఆర్కె 4 గడ్డ, శాంతి నగర్, అబ్రహం నగర్, లెనిన్ నగర్, జోడుపంపుల ఏరియా, రైల్వే స్టేషన్ ఏరియా, చైతన్య కాలనీ, తిలక్ నగర్ తదితర ప్రాంతాల్లో ఏకకాలంలో ఈ తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై భూమేష్ మాట్లాడుతూ, పట్టణంలో అక్రమంగా మద్యం విక్రయించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బెల్ట్ షాపులు నిర్వహించినా, అక్రమ మద్యం అమ్మకాలు చేసినా కేసులు నమోదు చేయడమే కాకుండా బైండోవర్ చర్యలు కూడా తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇకనైనా బెల్ట్ షాపులు మూసివేయాలని, లేకపోతే చట్టపరమైన కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఎస్సై భూమేష్‌తో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## రానున్న మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకోవాలి

**కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు దిశ నిర్దేశం చేసిన:ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్**



**ఆసిఫాబాద్, జనవరి 13 (ప్రజాజ్యోతి):** రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో ఆసిఫాబాద్ బల్దియా పై కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా శ్రేణులంతా కలిసి కట్టుగా పనిచేయాలని పార్టీ నియోజక వర్గ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ అన్నారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే.విఠల్ ,డిసిసి అధ్యక్షురాలు ఆత్రం సుగుణ, మాజీ డిసిసి అధ్యక్షులు కొక్కిరాల.విశ్వ ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ మంగ తో పాటు కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆసిఫాబాద్ లో తొలిసారిగా జరిగే మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకుందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుల్లా పని చేయాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేశారు.మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీచేయబోయే ఆశావహులు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో కానీ,డిసిసి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని, అందరం కలిసి ఇంచార్జి మంత్రి వర్యులు ఆదేశాను సారంగా ,గెలుపు గుర్రాలకు అందరి అభిప్రాయం మేరకు బి పారం అందిస్తామని తెలిపారు. ఇప్పటి నుండే వార్డులో పర్యటిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాలేష్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గాధ వేణి.మల్లేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం.డీ.నిజాం,దుర్గం. సోమయ్య ,నాంపల్లి.శంకర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుండా. శ్యాం,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మారుతి పటేల్, విశ్వ నాథ్, ఫైసల్, తరీఫ్, జావేద్, కార్తీక్,భీం రావు,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా వారోత్సవాల్లో అవగాహన కార్యక్రమం

**ప్రజలకు అవగాహన కల్పించి ఎస్.ఐ.సందీప్ కుమార్**



**కాగజ్‌నగర్ రూరల్: (ప్రజా జ్యోతి) :** రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా కాగజ్‌నగర్ మండలం బారెగూడ గ్రామంలో శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోట వేణుగోపాల్ పాల్గొన్నారు. రూరల్ ఎస్ఐ సందీప్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై గ్రామస్తులకు రోడ్డు భద్రతపై విలువైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ సందీప్ కుమార్ మాట్లాడుతూ రోడ్లపై వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు. అధిక వేగం ప్రమాదాలకు ప్రధాన కారణమని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. సర్పంచ్ కోట వేణుగోపాల్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని, ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ చేస్తున్న కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు గ్రామస్థాయిలో నిర్వహించడం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వెంకటేష్, వార్డు మెంబర్లు హరీష్, వెంకటేష్, హన్మంతు, రాజేష్, శ్రావణ్‌తో పాటు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ద్వారా గ్రామంలో రోడ్డు భద్రతపై అవగాహన పెరిగిందని నిర్వాహకులు తెలిపారు.

## ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి''ప్రజా జ్యోతి''సేవలు

**ప్రజా జ్యోతి''దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన తహసిల్దార్**

**మంచిర్యాల ప్రతినిధి జనవరి 13 ప్రజా జ్యోతి:** ప్రజా జ్యోతి దినపత్రిక మంచిర్యాల జిల్లా క్యాలెండర్‌ను నస్పూర్ తహసిల్దార్ సంతోష్ మంగళవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ, ప్రజా జ్యోతి పత్రిక ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి ప్రజల గళాన్ని బలంగా వినిపిస్తూ,సామాజిక సమస్యలపై నిరంతరంగా పోరాడుతోందని ప్రశంసించారు. మంచిర్యాల జిల్లా అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలు,ప్రజా సమస్యల పరిష్కారంపై పత్రిక చూపుతున్న చొరవ అభినందనీయమని పేర్కొన్నారు.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల సమస్యలను ప్రాధాన్యతతో ప్రచురిస్తూ పాలకుల దృష్టికి తీసుకెళ్లడంలో ప్రజా జ్యోతి కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు.మీడియా ప్రజల పక్షాన నిలబడి బాధ్యతాయుతంగా వ్యవహరించినప్పుడే సమాజంలో సానుకూల మార్పు సాధ్యమవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ హరిత, ఆర్ఐ లు చందర్,ప్రశాంత్,సర్వేయర్ రామబ్రహ్మం ప్రజా జ్యోతి దినపత్రిక పాత్రికేయులు పాల్గొన్నారు.



## కోసిని గ్రామ ప్రకృతి వనం విస్తృతంగా పరిశీలించిన అధికారులు



**కాగజ్‌నగర్ రూరల్, జనవరి 7 (ప్రజా జ్యోతి):** కాగజ్‌నగర్ మండలంలోని కోసిని గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రకృతి వనాన్ని బుధవారం సంబంధిత అధికారులు విస్తృతంగా సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఉజ్వల్ కుమార్, కాగజ్‌నగర్ రూరల్ ఎస్ఐ సందీప్, ఏపీఓ చంద్రశేఖర్, గ్రామ సర్పంచ్ వసాకే హనుమంతు, గ్రామ కార్యదర్శి రాజేష్ పాల్గొన్నారు. సందర్శన సందర్భంగా ప్రకృతి వనంలో చేపట్టిన వృక్షారోపణ కార్యక్రమాలు, మొక్కల సంరక్షణ, నీటి వసతులు, ఫెన్సింగ్ ఏర్పాటు, పరిశుభ్రత నిర్వహణ వంటి అంశాలను అధికారులు సమగ్రంగా పరిశీలించారు. ఇంకా అభివృద్ధి చేయాల్సిన పనులపై చర్చించి, అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు అందించారు. గ్రామ ప్రజలకు ఉపయోగపడేలా, పర్యావరణ సమతుల్యతను కాపాడే విధంగా ప్రకృతి వనాన్ని మరింత అభివృద్ధి చేయాలని అధికారులు సూచించారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో స్థానిక ప్రజల సహకారంతో ప్రకృతి వనాన్ని పరిరక్షించి, భవిష్యత్ తరాలకు హరిత వాతావరణాన్ని అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెరుగుతుందని, ప్రకృతి వనాన్ని గ్రామ ఆస్తిగా భావించి ప్రతి ఒక్కరూ కలిసి కాపాడాలని అధికారులు కోరారు.

## గొర్రెల, మేకలకు చర్మ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం



**కెరమేరి, జనవరి 13(ప్రజాజ్యోతి) :** కెరమేరి మండల కేంద్రంలోని సూర్దాపూర్ గ్రామంలో పశువైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలకు, మేకలకు చర్మ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. రైతులు, గొర్రెలు, మేకలకు ఆరోగ్య పరిరక్షణలో చర్మ వ్యాధి నివారణ టీకాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. అలాగే రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల పశువైద్య సిబ్బంది రాజు, సురేష్ పాల్గొని జంతువులకు టీకాలు వేయగా, గ్రామస్తుల్లో మల్లేష్, రమేష్, సురేష్, నాగోసె శ్రీకాంత్ శత్రు తదితరులు కూడా పాల్గొన్నారు. కార్యక్రమం ద్వారా గొర్రెలు, మేకలకు ఆరోగ్య పరిరక్షణ కేటాయించి రైతుల సమస్యలకు దృష్టి సారించారు.

## గెలిచిన రోజులకే అనుచిత వ్యాఖ్యలు:సమంజసం,మనోభావాలకు దెబ్బ

**ఆసిఫాబాద్, జనవరి 13 (ప్రజాజ్యోతి):** ఓ సోషల్ మీడియా వాట్సాప్ గ్రూప్లో కొందరు వర్గీయులు వాంకిడి మండలం డొడ్డిగూడ సర్పంచ్, ఉప సర్పంచ్ ల అనుచిత వ్యాఖ్యలు చేశారు. నిద్ర పోతున్నారని ఘాటుగా సోషల్ మీడియా వాట్సాప్ గ్రూప్ లో వ్యాఖ్యానించారు.వారు నిద్ర పోతున్న ఫోటోలు పెట్టండి అంటే పొంతన లేని సమాధానాలు ఇస్తూ... అవహేళనగా సమాధానాలు ఇవ్వడంతో వీరికి చట్టాలంటే చులకనగా కనిపిస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది అవమాన కారమైన నేరమేనమి పలువురు భావిస్తున్నారు. పదవీ బాధ్యతలు స్వీకరించి కొన్నిరోజులకే కొందరు తమ అభ్యర్థులు ఓటమి పాలు అయ్యారని గెలిచిన కొన్నిరోజులకే సర్పంచ్, ఉప సర్పంచ్ పై లేనిపోని అనుచిత ఆరోపణలు తగదని పలు వర్గీయులు ఆరోపిస్తున్నారు. సమస్య ఏదైనా తలెత్తుతే చెప్పాలి కానీ ఇలా సోషల్ మీడియా వాట్సాప్ గ్రూప్ లో అనుచిత వ్యాఖ్యలు కామెంట్ చేయడం అంటే అధికార గెలిచిన వ్యక్తుల మనోభావాలను కించ పరిచే విదంగా ఉన్నాయని గ్రామస్తులు భావిస్తున్నారు. ఇలాంటి కామెంట్ చేసిన వారిపై కఠిన చర్యలు పోలీసులు నిఘా పెట్టాలని, చర్యలు తీసుకోవాలని కోరారు. గెలిచిన రోజులకే ఓటమి ప్రత్యర్థులు అనుచిత వ్యాఖ్యలను కామెంట్స్ చేయడం మనో భావాలను దెబ్బతీసేందుకు దారి తిస్తున్నాయని తెలిపారు.

## మహిళ, బాలుడు అదృశ్యం కేసు నమోదు

**ఆసిఫాబాద్, జనవరి 13 (ప్రజాజ్యోతి):** బెజ్జూర్ మండల పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళ, బాలుడు అదృశ్యం కేసు నమోదు, దర్యాప్తు కొనసాగింపు...బెజ్జూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మహిళ మరియు ఆమె కుమారుడు అదృశ్యమైన ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.వివరాల ప్రకారం, గడ్చిరోలి జిల్లా, మహారాష్ట్రలోని అహరి గ్రామానికి చెందిన దూడ మల్లేష్ సన్నాఫ్ రాజయ్య (వయసు 65 సంవత్సరాలు) ఫిర్యాదు మేరకు, ఆయన పెద్ద కుమార్తె బండి సుజాత (వయసు 45 సంవత్సరాలు), వైఫ్ ఆఫ్ ప్రకాష్, గృహిణి, నివాసం సలగుపల్లి గ్రామం, తన కుమారుడు బండి శ్రావణ్ కుమార్ (వయసు 12 సంవత్సరాలు), విద్యార్థిని తీసుకుని 02.01.26 ఉదయం అహరి గ్రామం నుండి సలగుపల్లి వెళ్లేందుకు బయలుదేరింది. అనంతరం ఆమె మరియు బాలుడు ఇంటికి చేరుకోకపోవడంతో అనుమానం కలగడంతో కుటుంబ సభ్యులు వెతికినా ఎలాంటి ఆచూకీ లభించలేదు. మహిళ చివరిసారిగా ప్యారెట్ గ్రీన్ రంగు చీర, పింక్ రంగు బ్లౌజ్ ధరించి ఉండగా, బాలుడు గోధుమ రంగు టీ-షర్ట్, నీలిరంగు నైట్ ప్యాంట్ ధరించి ఉన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ ఘటనపై బెజ్జూర్ పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసుగా నమోదు చేసుకొని, అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. సంబంధిత ప్రాంతాలు, బంధువుల ఇళ్లు, ప్రయాణ మార్గాలను పరిశీలిస్తూ ఆచూకీ కనుగొనే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు.ఎవరైనా ఈ మహిళ లేదా బాలుడి గురించి సమాచారం తెలిసిన వారు సమీప పోలీస్ స్టేషన్‌ను లేదా బెజ్జూర్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. వారి ఆచూకీ తెలిస్తే వెంటనే ఈ దిగువ నంబర్లకు కాల్ చేసి సమాచారం ఇవ్వవలసినదిగా పొలిసు వారు తెలియచేయనైనది.బెజ్జూర్ ఎస్సై,సిఐ తెలిపారు.



## తిర్యాణి ఎస్ఐకి ఘన సన్మానం

**ఆసిఫాబాద్, జనవరి 13 (ప్రజాజ్యోతి):** తిర్యాణి మండలానికి చెందిన రిటైర్డ్ టీచర్ నైతం రామచందర్ కు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవి దక్కడంతో మర్యాదపూర్వకంగా తిర్యాణి ఎస్ఐ వెంకటేష్ ని కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఎస్సై నైతం రామచందర్ ను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ.. మారుమూల ప్రాంతం నుంచి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్మ, బొల్లం మల్లేష్, కూన సురేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అజ్మీరా శ్యామ్ నాయక్ నేతృత్వంలో యువత కాంగ్రెస్ చేరిక

**కాంగ్రెస్ పిలుపు -- యువత అందరిలో జోష్**



**ఆసిఫాబాద్, టౌన్ జనవరి 13 ప్రజా జ్యోతి:** కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఆసిఫాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా, ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని జనకపూర్ కాలనీ యువ నాయకుడు కట్కూర్ కుషాల్ ఆధ్వర్యంలో, కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన యువత అజ్మీరా శ్యామ్ నాయక్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీలో చేరారు. అజ్మీరా శ్యామ్ నాయక్ వారిని పార్టీకి స్వాగతిస్తూ, యువత పెద్ద ఎత్తున కాంగ్రెస్‌లో చేరినందుకు ఆనందం వ్యక్తం చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ విజయం సాధించేందుకు యంగా పని చేయాలని వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం. డీ. నిజాం, నాంపల్లి శంకర్, దీపక్ ముండే, యువత నాయకులు కౌశిక్, నదీం, హర్షిత్, ఆకాష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలకు పండుగ కానుకలు

**పండుగ వేళ పారిశుద్ధ్య కార్మికులకు అండగా గజ్జల లక్ష్మణ్**



**కాగజ్ నగర్ రూరల్: జనవరి13 (ప్రజా జ్యోతి):** కాగజ్‌నగర్ మునిసిపల్ పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు పండుగ సందర్భంగా బీజేపీ జిల్లా నాయకుడు గజ్జల లక్ష్మణ్ నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ద్వారక నగర్‌లోని నందిని క్లినిక్ సమీపంలో మంగళవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ పండుగ వేళ తమను గుర్తించి సహాయం అందించడం హర్షణీయమని, ఇలాంటి ప్రోత్సాహం తమ సేవలకు మరింత ఉత్సాహం కలిగిస్తుందని తెలిపారు. గజ్జల లక్ష్మణ్ మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రతకు పారిశుద్ధ్య కార్మికుల సేవలు కీలకమని పేర్కొన్నారు.

# మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలో ఆడపడుచులకు చీరాలను పంపిణీ



**మంచిర్యాల, 13, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలో కీ.శే. కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆడపడుచు అండా-దండా మన సాగరన్న పేరిట మంచిర్యాల శాసనసభ్యులు శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు గారి ఆధ్వర్యంలో ఆడపడుచులకు మంచిర్యాల ఎమ్మెల్యే సతీమణి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ మంగళవారం చీరలను పంపిణీ చేశారు .బతుకమ్మ పండుగకు ఇవ్వవలసిన చీరలను సంక్రాంతి పండుగ సందర్భంగా చిర్యాల నియోజకవర్గం లోని మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని ముల్కల్ల ,గుడిపేట్ ,నంనూరు లో ఆడపడుచులందరికీ చీరాలను పంపిణీ చేశారు .అనంతరం శ్రీమతి కొక్కిరాల సురేఖ ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆడపడుచులు తదితరులు పాల్గొన్నారు.

# అరైవ్ అలైవ్ -- 2026" రోడ్డు భద్రతా కార్యక్రమాలు ప్రారంభం

- మంచిర్యాల ,పెద్దపల్లి జోన్‌లో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన
- రోడ్డు భద్రత కేవలం పోలీస్ బాధ్యత మాత్రమే కాదూ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత
- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**మంచిర్యాల, 13, జనవరి ( ప్రజా జ్యోతి ):** గ్రామ స్థాయిలో రోడ్డు భద్రతా నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించి, రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించి ప్రజల ప్రాణ భద్రతను కాపాడాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ శాఖతో పాటు ఇతర ప్రభుత్వ శాఖలు సంయుక్తంగా "అరైవ్ అలైవ్ -- 2026" పేరిట రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జోన్‌లో 10 రోజుల పాటు రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల ,పెద్దపల్లి జోన్‌లో డీసీపీలు, ఏసీపీలు, సీఐలు, ఎస్ఐలు పాల్గొని ప్రత్యేక రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రోడ్డు భద్రత అనేది కేవలం పోలీస్ లేదా ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామస్థులు, యువత, వాహనదారులు అందరూ కలిసికట్టుగా రోడ్డు భద్రతకు బాధ్యత వహిస్తే ప్రమాదాలు గణనీయంగా తగ్గుతాయని తెలిపారు. సురక్షితంగా వాహనాలు నడపడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను ఎలా తగ్గించవచ్చో ప్రజలకు వివరించారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి తొలినిమిషాల్లో అందించే ప్రాథమిక చికిత్స అత్యంత కీలకమని, సరైన సమయంలో సరైన సహాయం అందిస్తే అనేక ప్రాణాలను కాపాడవచ్చని అధికారులు తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో అధికంగా ప్రాణ నష్టం జరుగుతున్న నేపథ్యంలో ప్రజల్లో భద్రతా అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరి వినియోగం, అతివేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనాలు నడపరాదనే అంశాలపై స్పష్టమైన సూచనలు చేశారు. రోడ్డు భద్రత అనేది కేవలం పోలీస్ శాఖ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి వాహనదారుడి సామాజిక బాధ్యత అని మరోసారి గుర్తు చేస్తూ, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను నివారించి ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యానికి చేరుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా, అదే ప్రాంతానికి చెందిన రోడ్డు ప్రమాద బాధితులు లేదా వారి కుటుంబ సభ్యుల నిజ జీవిత అనుభవాలను ప్రజలతో పంచుకోవడం ద్వారా రోడ్డు ప్రమాదాల వల్ల కలిగే నష్టాన్ని వివరించారు. చిన్న నిర్లక్ష్యం ఎలా కుటుంబాలను జీవితాంతం బాధలోకి నెట్టేస్తుందో ప్రజలకు అవగాహనను కల్పించారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజల్లో మార్పు తీసుకువచ్చి, ప్రమాదాలను తగ్గించి, ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఇంటికి చేరాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని పోలీస్ అధికారులు తెలిపారు. అవగాహన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు, యువత, ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ 60 వార్డుల ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితాలను పరిశీలించుకోవచ్చు

**మంచిర్యాల, 13, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల నగరపాలక సంస్థ పట్టణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన నెం. 1362/ టి ఎస్ ఈ సి బి యు ఎల్ బి ఎస్/2025, తేదీ.7.1.2026 ప్రకారం నగరపాలక సంస్థ మంచిర్యాల పరిధిలోని 60 వార్డులకు సంబంధించిన ముసాయిదా పోలింగ్ స్టేషన్లో జాబితాలు మంగళవారం ప్రచురించబడ్డాయని మంచిర్యాల నగరపాలక సంస్థ కమిషనర్ తెలిపారు. ఈ ముసాయిదా పోలింగ్ స్టేషన్లో జాబితాలు ప్రజల అందరి సమాచారం కోసం ఉంచబడ్డాయని వాటిని ఉంచబడిన కార్యాలయాల లోని నోటీసు బోర్డుల వద్ద ఉంచబడ్డాయని సంబంధిత కార్యాలయాల వివరాలు తెలిపారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం, మంచిర్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం, మంచిర్యాల నగరపాలక సంస్థ కార్యాలయం, మంచిర్యాల తహసీల్దార్ కార్యాలయం, నస్పూర్ తాసిల్దార్ కార్యాలయం, హాజీపూర్ తహసీల్దార్ కార్యాలయం, మంచిర్యాల సబ్- రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితాలు ఉంచబడ్డాయని తెలిపారు.



# 108 ఉమ్మడి జిల్లాల ప్రోగ్రాం మేనేజర్ ( పీఎం ) ఆకస్మిక తనిఖీ చేసిన సామ్రాట్

**వాంకిడి,జనవరి 12(ప్రజాజ్యోతి ):** జిల్లా కేంద్రం లో 108 అంబులెన్స్ లను మంగళవారం రోజున ఆకస్మిక తనిఖీ చేసిన సామ్రాట్ అంబులెన్స్ లోని మెడికల్ ఎక్విప్మెంట్స్ పనితీరును మరియు మెడిసిన్ ను తనిఖీ చేయడం జరిగినది మూడు నెలల రికార్డ్స్ ను చూడడం జరిగినది పలు సూచనలు చేయడం జరిగినది 108 కు ఫోన్ రాగానే తక్షణమే స్పందించాలి అని అనడం జరిగినది ఎక్స్పైరీ మెడిసిన్ నెల ముందే తీసివేయాలని చెప్పడం జరిగినది పాల్గొన్నవారు ఈఎంటిలు ప్రవీణ్ పరుశురాం పైలెట్లు కొమరయ్య విలాస్ లు వున్నారు.

# విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో లోన్వెల్లి గ్రామంలో ప్రజాబాట. గృహజ్యోతి కరపత్రాలు పంపిణీ



**జనవరి13,సిర్పూర్(టి)నియోజకవర్గ స్థాయి ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండలంలోని లోనువెల్లి గ్రామంలో ఈరోజు మంగళవారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పల్లె బాట కార్యక్రమం నిర్వహించి విద్యుత్తు వినియోగదారులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. గృహ మరియు వ్యవసాయ విద్యుత్ వినియోగదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు విద్యుత్తు ప్రమాదాల నివారణకై తగు సూచనలు చేస్తూ గృహజ్యోతి కరపత్రాలను పంచారు . అలాగే వినియోగదారులకు, నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, గ్రామ ప్రజలు, సిర్పూర్ ఇన్చార్జ్ ఏఈ జగన్మోహన్, శ్రీనివాస్, లైన్ ఇన్స్పెక్టర్ సురేష్ లైనమెన్, తదితరులు పాల్గొన్నారు.

# కాగజ్‌నగర్ మున్సిపల్ ఓటర్ల జాబితా విడుదల

**కాగజ్‌నగర్ రూరల్: జనవరి13 (ప్రజా జ్యోతి):** కాగజ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో తాజా ఓటర్ల జాబితాను ఎన్నికల అధికారులు విడుదల చేశారు. విడుదల చేసిన జాబితా ప్రకారం మున్సిపాలిటీలో మొత్తం 51,205 మంది ఓటర్లు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. వీరిలో 25,004 మంది పురుష ఓటర్లు, 26,193 మంది మహిళా ఓటర్లు కాగా, ఇతరులు 8 మంది ఉన్నారు. మొత్తం ఓటర్లలో పురుషుల కంటే మహిళా ఓటర్ల సంఖ్య అధికంగా ఉండటం గమనార్హమని అధికారులు తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఓటరు తమ పేరు, చిరునామా, వయస్సు వంటి వివరాలను జాగ్రత్తగా పరిశీలించుకోవాలని సూచించారు. జాబితాలో తప్పులు ఉంటే సంబంధిత ఎన్నికల కార్యాలయాన్ని సంప్రదించి సవరణలు చేయించుకోవాలని అధికారులు తెలిపారు. ఓటు హక్కు ప్రతి పౌరుని మౌలిక హక్కు అని, ఎన్నికల్లో చురుకైన భాగస్వామ్యం కల్పించుకోవాలని పిలుపునిచ్చారు.

## ఈ నెల 16న నిర్మల్ కు సీఎం రాక



**మామడ జనవరి 14 (ప్రజా జ్యోతి):** ఈ నెల 16వ తేదీన నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో రాష్ట్ర ముఖ్యమంత్రి బహిరంగ సభ నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం ఎస్పీ జానకి షర్మిలతో కలిసి పరిశీలించారు. ముఖ్యమంత్రి బహిరంగ సభకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. సభా వేదిక, టెంట్, తగిన సంఖ్యలో కుర్చీలు ఏర్పాటు చేయడంతో పాటు, ప్రత్యేక పార్కింగ్ సదుపాయాలు కల్పించాలని సూచించారు. అలాగే పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ ఏర్పాట్ల పరిశీలనలో అదనపు ఎస్పీ సాయికిరణ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కళ్యాణం కమనీయం గోదా రంగనాథుల కళ్యాణం



**ఖానాపూర్ జనవరి 13 (ప్రజా జ్యోతి )**

ఖానాపూర్ గోదాకృష్ణ మందిరంలో మంగళవారం నేత్రపర్వంగా జరిగింది. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మంగళవారం గోదా రంగనాథ కళ్యాణాన్ని నిర్వహించారు .వేద పండితులు మొదటగా విశ్వక్సేన ఆరాధన నిర్వహించి వాసుదేవ పుణ్యావహవాచనం క్రతువును సంప్రదాయంగా నిర్వహించారు. మానవ కళ్యాణం దంపతుల ఆనందానికి వంశాభివృద్ధికి అయితే భగవత్ కళ్యాణం లోక సుభిక్షానికి అని పండితులు వివరించారు. గోదాదేవి తన ప్రేమతో రంగనాథుని వరించిన విషయాన్ని భక్తులకు వివరించారు. వధూవరుల ప్రవరను చదువుతూ గోదమ్మ రంగనాథుల కుటుంబ ప్రశస్తిని వివరించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు లక్ష్మణాచార్య ,ఆచార్య చిలుక ముక్కు విష్ణు ,ఆచార్య శరత్ , ధర్మపురి దేవస్థాన అర్చకులు ప్రదీప్ ఆచార్య గోదా గోష్టి సభ్యులు పాల్గొన్నారు.అమ్మ వైభవ మాధుర్యం తెలిసింది గత నెల రోజులుగా గోదా కృష్ణ మందిరంలో నిర్వహిస్తున్న తిరుప్పావై సేవాకాలానికి క్రమం తప్పకుండా హాజరవుతున్నామని అమ్మ వైభవ మాధుర్యాన్ని కొంత రుచి చూశామని భక్తులు కొండాడి అరుణ, పైడిపల్లిఉమాదేవిలు అన్నారు . ధనుర్మాస వ్రతం ఆనందాన్ని కలిగించిందని మనసుకు ప్రశాంతత చేకూరిందని అన్నారు. వైద్యులు విజయకుమార్ ప్రవచనం ద్వారా చాలా లోతైన ఆధ్యాత్మిక విషయాలు తెలుసుకున్నామని అన్నారు .ఈ వ్రతం మరింత వ్యాప్తి చేయడానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు . కార్యక్రమం అనంతరం మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించి గోదా కృష్ణ అర్చకులు వద్దిపర్తి వెంకటరమణ దంపతులను పైడిపల్లి ఉమాదేవి రవీంద్రరావు సన్మానించారు ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం కొండాడి శ్రీనివాసరావుఅయిలేని సంజీవరావు గోదా గోష్టి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను అడ్డుకుంటాం

**మాజీ మంత్రి జోగు రామన్న**

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 13, (ప్రజా జ్యోతి):** గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూ ర్తిగా విఫలమైన తెలంగాణ రా ష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా పర్యటనను అడ్డుకుంటా మని మాజీ మంత్రి, బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న హెచ్చరించారు. రైతు లకు ఇచ్చిన హామీలను కాంగ్రె స్ ప్రభుత్వం పూర్తిగా విస్మరిం చిందని, గతంలో బిఆర్ఎస్ ప్ర భుత్వం రైతు సంక్షేమం కోసం చేపట్టిన పథకాలన్నీ ఎత్తివేసే ధోరణిని అవలం బిస్తుందని ఆ రోపించారు.ఆన్ లైన్ క్రాఫ్ట్ స ర్వే విధానంతో మరోసారి రైతు లకు పూర్తి అన్యాయం జరుగు తుందన్నారు. అన్ని వర్గాలకు మోసపూరిత హామీలతో పా టు, రైతులకు రైతు బంధు ఎ గ్గొట్టడమే కాకుండా, తెలంగా ణ ప్రభుత్వం కల్పించిన ఉద్యో గాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇఅబశ్రీశ్రీ చ్చిందని మాయ మాటలు చె ప్పి ప్రజలను మోసం చేసిన ఈ ముఖ్యమంత్రిని ఆదిలాబాద్ పర్యటనలో అడ్డు కుంటామని మాజీ మంత్రి జోగు రామన్న హెచ్చరించారు. యువత, రైతు లు సీఎం నను అడ్డుకునే కా ర్యక్రమంలో ప్రతి ఒక్కరు తరలి రావాలని పిలుపు నిచ్చారు. మంగళవారం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జోగు రా మన్న విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి కాంగ్రెస్ మోస పూరిత మాటలను బయట పెట్టారు. జోగు రామన్న మా ట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డికి రైతుల బాధలు పట్టవు కానీ ఎన్నికలు రాగానే కానుకలు గు ర్తుకు వస్తున్నాయన్నారు. మ రోసారి ఆన్ లైన్ క్రాఫ్ట్ సర్వే విధానంతో రైతులకు అన్యా యం చేస్తుందన్నారు. భూమి ఉన్న రైతులకు రైతు బంధు ఎగ బెట్టేందుకు 1.2 పా యిం ట్లు 8. విధానం తో రైతుల కు మోసం చేస్తున్నారన్నారు. గడి చిన రెండు సంవత్సరాల కా లంలో సీఎం రేవంత్ రెడ్డి జిల్లా కు చేసిందేమీ లేదు కానీ చనా క కొరాట ప్రాజెక్టు ట్రాయల్ రన్ పేరుతో ఎంపిటిసి జడ్పిటిసి ఎ న్నికల ప్రచారంలో భాగంగా పఅబశ్రీశ్రీ ర్యటన చేయడం రైతులు గమ నిస్తున్నారన్నారు. ఎన్నికలు వ స్తేనే రైతుబంధు వేస్తున్నారు. తప్ప రైతులకు కావాల్సిన యూరియా రైతుబంధు, కొను గోళ్లలో, కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫల మై తుందన్నా రు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో 60 వేల ఎకరాలకు సాఅబశ్రీశ్రీగు నీరు అందించే దిశగా మాజీ సీ ఎం కేసీఆర్ రైతాంగానికి మే లు జరిగేలా 2100 కోట్ల రూపా యల పనులను ప్రారంభించి అధునాతన 45 కిలోమీటర్ల మేం లైన్ కెనాల్ ను కూడా పూ ర్తిచేసిన ఘనత బిఆర్ఎస్ ప్ర భుత్వాన్ని అన్నారు.






## మస్కాపూర్ లో సంక్రాంతి సీజన్ 3 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఖానాపూర్ సీఐ అజయ్ కుమార్

**ఖానాపూర్ జనవరి 13 (ప్రజా జ్యోతి):** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ గ్రామంల్లో గ్రామ యువత ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా మంగళవారం ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ అజయ్ కుమార్ ప్రారంభించారు గ్రామీణ యువతను క్రీడల వైపు ఆకర్షించి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేయాలనే ఉద్దేశంతో ఈ టోర్నమెంట్ను ఏర్పాటు చేశామని నిర్వాహకులు తెలిపారు ఈ టోర్నమెంట్ ప్రారంభించిన సందర్భంగా సీఐ అజయ్ కుమార్ మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు. క్రీడల వల్ల శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. చదువు--క్రీడలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగితే మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ క్రికెట్ టోర్నమెంట్లో, చివరగా విజేత గా నిలిచిన జట్టుకు ట్రోఫీతో పాటు మొదటి బహుమతి 20,వేలరూపాయలు రెండవ బహుమతి 10,వేల రూపాయలు బహుమతులుగా అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఖానాపూర్ ఎస్సై రాహుల్ గైక్వాడ్ గ్రామ సర్పంచ్ దొనికేని లక్ష్మీ దయానంద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్దుల్ మజీద్ ఉప సర్పంచ్ వెంకటేష్ మాజీ ఉపసర్పంచ్ ధోనికేని సాగర్, పంచాయతీ కార్యదర్శి కల్పన, గ్రామ పెద్దలు. యువజన నాయకులు, క్రీడాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనగా క్రీడాకారుల ఉత్సాహంగా పాల్గొన్నారు

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**నిర్మల్, జనవరి 13 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్మల్ పట్టణం , రూరల్, సారంగాపూర్, సొన్, మామడ, లక్ష్మణచందా, దిలవార్ పూర్, నర్సాపూర్ మండలాలకు చెందిన 103 మంది లబ్ధిదారులకు రూ.32 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, జిల్లా, పట్టణ బీజేపీ నాయకులు, పట్టణ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ లో చేరిన వార్డు మెంబర్

**కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరిక**



**నిర్మల్, జనవరి 13 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా దిలావర్ పూర్ మండలం లోలం గ్రామ 3 వ వార్డు మెంబర్ ఆఫ్రీన్ సుల్తానా కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మంద మల్లేష్, సర్పంచ్ శ్రీలత తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి బహిరంగ సభ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్, జనవరి 13 (ప్రజాజ్యోతి):** నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో రాష్ట్ర ముఖ్యమంత్రి బహిరంగ సభ నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి బహిరంగ సభకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. సభా వేదిక, టెంట్, తగిన సంఖ్యలో కుర్చీలు ఏర్పాటు చేయడంతో పాటు, ప్రత్యేక పార్కింగ్ సదుపాయాలు కల్పించాలని సూచించారు. సభకు హాజరయ్యే ప్రజలకు అవసరమైన త్రాగునీటి సదుపాయం ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, సభకు హాజరయ్యే ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ ఏర్పాట్ల పరిశీలనలో అదనపు ఎస్పీ సాయికిరణ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి అరైవ్ అలైవ్ -- 2026 ఉద్యమం ప్రారంభం"

**సారంగాపూర్, జనవరి 13,ప్రజా జ్యోతి:** పోలీస్ ఆధ్వర్యంలో జాం గ్రామంలో రోడ్డు భద్రత అవగాహన సదస్సు రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించి ప్రజల ప్రాణ భద్రతను కాపాడాలనే లక్ష్యంతో తెలంగాణ పోలీస్, రవాణా, ఆరోగ్య శాఖలు సంయుక్తంగా అరైవ్ అలైవ్ 2026,పేరిట రాష్ట్ర స్థాయి 10 రోజుల రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాలు ప్రారంభించారు. తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఐపీఎస్ పర్యవేక్షణలో నిర్వహించబ డుతుందనీ అన్నారు. నిర్మల్ జిల్లా ఎస్పీ డా,జానకి షర్మిల ఐపీస్ ఆదేశాల మేరకు జామ్ గ్రామంలో ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ గ్రామీణ రోడ్డు భద్రత దినం సందర్భంగా గ్రామస్థులతో సమావేశం నిర్వహించి, రోడ్డు భద్రత నియమాల గురించి క్లుప్తంగా వివరించారు. హెల్మెట్, సీటుబెల్ట్ ప్రాధాన్యత, ఫస్ట్ ఎయిడ్ వినియోగం, భద్రత




నియమాలు,ప్రమాద బాధితుల తో మాట్లాదరు. అనంతరం రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించరు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ప్రణీత్ రెడ్డి, వినిల్, జామ్ సర్పంచ్ కరిపే రవళి విలాస్, ఉప సర్పంచ్ బింగి గంగాధర్,దేవన్న, దాసరి ప్రశాంత్,గ్రామస్థులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# ముఖ్య మంత్రి చేతుల మీదుగా సదర్మాట్ బ్యారేజి ప్రారంభోత్సవం

**పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్న యంత్రాంగం**

**సీఎం కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించి, అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**నిర్మల్, జనవరి 13 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఈ నెల 16వ తేదీన మామడ మండలం పొన్కల్ గ్రామంలో నిర్మించిన సదర్మాట్ బ్యారేజీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరవుతున్నందున ఈ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. సదర్మాట్ బ్యారేజి ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏర్పాట్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. బ్యారేజి ప్రాంగణం పరిశీలించి, ఏర్పాట్లపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. హెలిప్యాడ్ ను పరిశీలించారు. హెలిప్యాడ్ నుండి బ్యారేజీ వరకు సరైన రోడ్డు సౌకర్యం ఉండాలన్నారు. అధికారులు, వివిఐపి లకు అనువైన పార్కింగ్ ను ఏర్పాటు చేయాలని చెప్పారు. త్రాగునీరు, మరుగుదొడ్లు, టెంట్, షామియానా, సరిపడినన్ని కుర్చీలు, తదితర వసతులు కల్పించాలని సూచించారు. అత్యవసర వైద్య బృందం సిద్ధంగా ఉంచాలన్నారు. విద్యుత్ సరఫరాలో



అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేస్తూ, వారికి కేటాయించిన బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించి, ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలని పేర్కొన్నారు. సదర్మాట్ బ్యారేజ్ పరిసర ప్రాంతాల్లో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలీసు సిబ్బందికి, భద్రత ఏర్పాట్లపై కీలక సూచనలు చేశారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డిఓ రత్నకళ్యాణి, నీటిపారుదల శాఖ అధికారి అనిల్, డిపిఓ శ్రీనివాస్, జిల్లా ఎక్సైజ్ అధికారి ఎం.ఎ రజాక్, అగ్నిమాపక శాఖ అధికారి ప్రభాకర్, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో సుశీల్ రెడ్డి, వివిధ విభాగాల ఇంజనీరింగ్ అధికారులు, పోలీసు శాఖల అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# పొన్కల్ సదర్మాట్ బ్యారేజీ ప్రారంభోత్సవానికి ముహూర్తం ఫిక్స్

**మామడ జనవరి 14 (ప్రజా జ్యోతి):** మామడ మండలం పొన్కల్ గ్రామంలో ఈ నెల 16న జరిగే సదర్మాట్ బ్యారేజీ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హాజరవుతున్న నేపథ్యంలో, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఏర్పాట్లను పరిశీలించి అధికారులతో సమీక్షించారు. కార్యక్రమానికి అన్ని వసతులు పకడ్బందీగా పూర్తి చేయాలని, హెలిప్యాడ్, రోడ్డు, పార్కింగ్, త్రాగునీరు, వైద్య సేవలు, విద్యుత్ సరఫరా, పోలీసు బందోబస్తు వంటి ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**సోన్, జనవరి 13(ప్రజా జ్యోతి ):** నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు మంగళవారం రోజున సోన్ మండలానికి చెందిన పలువురికి సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు వైద్య చికిత్స కోసం ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ నిధులను త్వరితగతిన విడుదల చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రావుల రాంనాథ్,శీను, సీఎం సహాయ నిధి లబ్ధిదారులు,తదితరులు ఉన్నారు.

# నేడు కడ్తాల్ అయ్యప్ప ఆలయంలో సంక్రాంతి వేడుకలు



**సోన్, జనవరి 13(ప్రజా జ్యోతి):** సోన్ మండలంలోని కడ్తాల్ గ్రామంలో శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయంలో కర్పూరం మకరజ్యోతి దర్శనానికి సిద్ధమైంది. సుప్రసిద్ధ శబరిమల ఆలయ గురు స్వామి నర్సారెడ్డి తెలిపారు. బుధవారం సంక్రాంతి సంబరాలు, ఉదయం స్వామివారికి సుప్రభాత సేవ అనంతరం విశేషాలంకరణ చేపట్టనున్నారు. స్వామివారి ఆభరణాలు, ఉత్సవ విగ్రహాన్ని రథంలో ఊరేగించి, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం చేపట్టనున్నారు. సాయంత్రం కర్పూర మకర జ్యోతి దర్శనం ఉంటుందని వెల్లడించారు.

# నాకాబంది లో ఆదిలాబాద్ జిల్లా

**నేరాల నియంత్రణకు నాకా బంది నిర్వహణ**

**జిల్లావ్యాప్తంగా 28 చెక్ పోస్టు లు ఏర్పాటు**

**సాయంత్రం 8:00 గంటల నుం డి రాత్రి 10:30 వరకు జిల్లాలో పూర్తిగా సరిహద్దుల్లో, పట్టణా ల్లో ఏకకాలంలో నాకా బంది ని ర్వహించిన జిల్లా పోలీసులు**

**చట్ట వ్యతిరేక కార్యకలాపాల కు, అక్రమ రవాణల కు చెక్**

**37 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు, 8 నంబర్ ప్లేట్ లేని వాహనాలు స్వాధీనం**

**జిల్లావ్యాప్తంగా సరైన ధ్రువప త్రాలు లేని ద్విచక్ర వాహనాలు స్వాధీనం**

**జిల్లావ్యాప్తంగా ఏకకాలంలో నాకాబంది నిర్వహించిన అన్ని పోలీసు స్టేషన్ అధికారులు, సి బ్బంది**

**జిల్లాతో మహారాష్ట్ర సరిహద్దు ల్లో, అంతర జిల్లా సరిహద్దుల్లో, పట్టణాల్లో వాహన తనిఖీలు**

**మొత్తం 20 పోలీస్ స్టేషన్ ల పరిధిలో నిర్వహించిన నాకా బంది**

**స్వయంగా నాకాబంది చెక్ పో స్ట్ లను పరిశీలించిన జిల్లా ఎ స్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 13, (ప్రజా జ్యోతి):** గత రాత్రి 8 గంటల నుండి పదిన్నర గంటల వరకు జిల్లా వ్యాప్తంగా ఏకకాలంలో నాకా బంది నిర్వహించడం జరిగింది. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా 20 పోలీస్ స్టేషన్ ల పరిధిలో 28 చెక్పోస్ట్ లను ఏ ర్పాటు చేసి చట్ట వ్యతిరేక కా ర్యకలాపాలు అక్రమ రవాణాల కు అడ్డుకట్ట వేశారు. నిబంధన లు అతిక్రమించి నంబర్ ప్లేట్ లేకుండా, డ్రంక్ అండ్ డ్రైవ్ చే స్తూ, లైసెన్స్ లేకుండా తిరుగు తున్న వాహనదారులపై చర్య లు తీసుకోవడం జరిగిందని తె లిపారు. అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా మహారాష్ట్ర తో సరిహద్దుతో ఉన్న అన్ని పో లీస్ స్టేషన్ ల పరిధిలో చెక్ పో స్ట్ లను ఏర్పాటు చేసి కట్టడి చేయడం జరిగిందని తెలిపా రు. గత రాత్రి ఆదిలాబాద్ ప ట్టణంలో జిల్లా ఎస్పీ స్వయం గా పాల్గొని మైనర్లు వాహనా లు నడుపుతున్న క్రమంలో పరిశీలించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకుండా ఆటో డ్రైవ ర్లు ద్విచక్ర వాహనదారులను పరిశీలించారు. సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపే వారిపై జరిమానాలు విధించా రు. ఈ కార్యక్రమంలో జిల్లాలో ఉట్నూర్ అదనపు ఎస్పీ కాజ ల్ సింగ్ ఐపీఎస్, ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, సిఐ లు ఎస్సైలు సిబ్బంది జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీస్ స్టేష న్ల పరిధిలో పాల్గొన్నారు.

## వినూత్న పద్ధతిలో ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన

**బోథ్, జనవరి 13 (ప్రజా జ్యోతి):** బోథ్ మండలంలోని పొచ్చెర ఎక్స్ రోడ్ వద్ద మంగళవారం సిఐ.డి. గురుస్వామి ఆధ్వర్యంలో బోథ్ పోలీసులు వినూత్న రీతిలో ప్రయాణికులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించారు. ఈ క్రమంలోనే రహదారి నియమాలను పాటిస్తున్న ప్రయాణికులను అభినందిస్తూ గులాబీలను అందించారు. ఈ సందర్భంగా సిఐ.డి. గురుస్వామి మాట్లాడుతూ హెల్మెట్ ప్రయాణం సురక్షితమని ప్రాణాలను కాపాడుతుందని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు ప్రయాణ సమయంలో రహదారి నిబంధనలను పాటించాలని సూచించారు. అంతేకాకుండా సురక్షిత ప్రయాణమే ఎంతో మేలని చెప్పారు. ముఖ్యంగా హెల్మెట్ ధరించి ప్రయాణం చేయడమూలంగా జీవితానికి అది ఒక భరోసాగా నిలుస్తుందని తెలిపారు. అందుకే ప్రతి ఒక్కరు ప్రయాణ సమయంలో హెల్మెట్ ను కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీ సాయి, పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.



## నాగోబా జాతరను విజయవంతం చేయాలి

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 13, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ లో ఈ నె ల 18 నుండి 25వ తేదీ వరకు నిర్వహించనున్న నాగోబా జా తరను విజయవంతం చేయా లని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అ న్నారు.మంగళవారం కేస్లాపూ ర్ దర్బార్ హాల్లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఉట్నూర్ స మగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటిడిఎ) ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్, ఖానా పూర్ శాసనసభ్యులు వెడ్మ బొ జ్జుతో కలిసి జాతర ఏర్పాట్ల పై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గి రిజనుల ఆరాధ్య దైవమైన నా గోబా జాతరను సాంప్రదాయ బద్ధంగా, పటిష్టంగా నిర్వహిం చేందుకు అన్ని ఏర్పాట్లు చేప ట్టాలని అధికారులను ఆదే శించారు. జాతరకు వచ్చే భక్తు లకు ఎలాంటి ఇబ్బందులు త లెత్తకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సూ చించారు. ఈ నెల 18వ తేదీ రాత్రి మహాపూజతో జాతర ప్రా రంభమవుతుందని, 22వ తేదీ న దర్బార్ నిర్వహించడం జరు గుతుందని తెలిపారు. ఇప్పటి వరకు శాఖల వారీగా చేపట్టిన పనులు సుమారు 80 శాతం పూర్తయ్యాయని, మిగిలిన ప నులను వెంటనే పూర్తి చేయా లని ఆదేశించారు.



## డాక్టర్ వేణుగోపాలకృష్ణకు స్వగ్రామంలో సన్మానం

**ఖానాపూర్ జనవరి 13 (ప్రజాజ్యోతి):** మస్కాపూర్ గ్రామస్తులు ప్రముఖ వైద్యులు ఆసుపత్రి సూపరెడెంట్ గా ఉన్నత సేవలు అందించి ఉత్తమ వైద్యాధికారిగా ప్రశంసలు పొందిన డాక్టర్ వేణుగోపాలకృష్ణ ను ఘనంగా సన్మానించారు మస్కాపూర్ సంక్రాంతి క్రికెట్ టోర్నమెంట్ కి ముఖ్య అతిథిగా ఆహ్వానించి అభినందించారు డాక్టర్ వేణుగోపాలకృష్ణ వైద్యరంగంలో, కళా రంగంలో, ఉన్నత సేవలకు జాతీయ , రాష్ట్ర ,జిల్లా స్థాయి అవార్డులు ,నందిపురస్కారాలు వరించాయి మస్కాపూర్ క్రికెట్ కెప్టెన్స్ దోనికేని సాగర్ , ఇమ్రాన్ ,చిలుకూరి వెంకట్రాములు , బలగం రాజేశ్వరి ,ఉపసర్పంచ్ దోనికేని వెంకటేష్ లతో పాటు అద్వాల సాగర్ , బలగం రాకేష్, అనిల్,శ్రీకాంత్,ఉదయ్,వివేక్ కృష్ణ పాల్గొని డాక్టర్ వేణుగోపాల్ కృష్ణ నీ అభినందించారు

## నిర్మల్ పట్టణంలో ఎమ్మెల్యే విస్తృత పర్యటన

**కాలనీ వాసుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మహేశ్వర్ రెడ్డి**

**నిర్మల్, జనవరి 13 (ప్రజాజ్యోతి):** నిర్మల్ పట్టణంలోని పలు ప్రాంతాల్లో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి విస్తృతంగా పర్యటించారు. పట్టణంలోని మంజులాపూర్, శాస్త్రీనగర్, శ్రీనగర్, బోయవాడ, ప్రియదర్శిని నగర్ కాలనీలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి కాలనీ వాసుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాస్త్రీనగర్ శివాలయం తో పాటు, శ్రీనగర్ హనుమాన్ ఆలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వార్డు లలో సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, మేడిసెమ్మ రాజు, డా మల్లికార్జున రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, తో పాటు పట్టణ బీజేపీ నాయకులు, తాజా మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో సంక్రాంతి ఉత్సవం

**లక్ష్మణ్ చందా, జనవరి 13(ప్రజా జ్యోతి) :** లక్ష్మణచాంద మండలంలోని పీచర గ్రామంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో సంక్రాంతి ఉత్సవం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ప్రధాన వక్త తెలంగాణ ప్రాంత గ్రామ వికాస్ సహ సంయోజక్ శ్రీ వేంపల్లి ప్రతాప్ సంక్రాంతి ఉత్సవం ఉద్దేశించి మాట్లాడుతూ సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే కాలమే మకర సంక్రమణము మకర సంక్రమణము నుండి ఉత్తరాయణ పుణ్యకాలము ప్రారంభము అవుతుందని చెప్పారు. భోగి మంటలలో మనం కాల్చాల్సింది పనికిరాని వస్తువులు కాదు, పనికిరాని ఆలోచనలు, అలవాట్లు, లక్షణాలు అని చెప్పారు. అంతే కాకుండా నువ్వులు బెల్లం స్నేహానికి మాధుర్యానికి ఐక్యతకు చిహ్నం అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో



గ్రామ సర్పంచ్ తిప్పని రాజేశ్వర్, ఖండ కార్యవాహ ఆకారపు చిన్నయ్య, ఖండ శారీరక్ ప్రముఖ్ ముఖేష్, అబ్బ భూమేష్, స్వయంసేవకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.